# బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ సోమవారం, 31 ఆగస్టు-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


## సెప్టెంబర్ 1వ తేదీన ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాక



వివరాలు 2లో..

## వేములవాడ పట్టణ కాంగ్రెస్ నూతన కమిటీ



వివరాలు 2లో..

## ఇరాన్ లారక్ ఐలాండ్‌పై అమెరికా దాడులు..

### మూల్యం తప్పదన్న ఐఆర్‌జీసీ..



**న్యూఢిల్లీ, ఆగస్టు 30 :** హోర్ముజ్ జలసంధిలోని లారక్ ఐలాండ్‌లో ఇరాన్‌కు చెందిన లాంచ్ సిస్టమ్స్ మీద అమెరికా దాడులు చేసింది. ఈ విషయాన్ని అమెరికా ఉన్నతాధికారి ధ్రువీకరించినట్లు అంతర్జాతీయ మీడియా సంస్థ రాయిటర్స్ పేర్కొంది. 'హోర్ముజ్ జలసంధిలోని లారక్ ఐలాండ్‌లో ఇరాన్‌కు చెందిన రెండు లాంచర్స్ మీద అమెరికా సైన్యం ఈ రోజు తెల్లవారు జామున (సోమవారం) దాడులు చేసిందని కచ్చితంగా చెప్పగలను. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ దళాలు హోర్ముజ్‌లో సీమైన్స్ కలిగిన రాకెట్లను పేల్చడానికి సిద్ధమవుతుండగా అమెరికా దాడులు చేసింది'అని ఆయన రాయిటర్స్‌తో తెలిపారు.అమెరికా దాడులను ఐఆర్‌జీసీ ధ్రువీకరించింది. లారక్ ఐలాండ్‌లో అమెరికా దాడులు చేసిందని.. పలువురు సైనికులు, సామాన్య ప్రజలు గాయపడ్డారని, మరి కొంతమంది ప్రాణాలు కోల్పోయారని వెల్లడించింది. అమెరికా దాడులపై ఐఆర్‌జీసీ తీవ్రంగా స్పందించినట్లు ఇరాన్ స్టేట్ మిగతా 3లో..

## అఖిలేశ్ సీఎం కావాలంటే అసదుద్దీన్ మద్దతు అవసరం

- ఏఐఎంఐఎం నేత కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 30 :** సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ ఉత్తరప్రదేశ్ సీఎం కావాలంటే అసదుద్దీన్ ఓవైసీ మద్దతు అవసరమని ఏఐఎంఐఎం నేత షాదాబ్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఓవైసీ లేకుండా అఖిలేశ్ యాదవ్ రాజకీయ వ్యూహం అసంపూర్ణంగానే ఉంటుందని పేర్కొన్నారు. రాబోయే యూపీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అఖిలేశ్ యాదవ్‌కు సలహా ఇస్తూ ఆయన తాజాగా ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా 3లో..

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీ డ్రామాలు



- జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలి
- మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 30 :** బీసీ రిజర్వేషన్లపై బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మొదటి నుంచీ డ్రామాలు ఆడుతున్నాయని మాజీ మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు. స్వాతంత్ర్యం సిద్ధించి 79 ఏండ్లు అవుతున్నా బీసీలకు తగిన న్యాయం జరుగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా, ఉద్యోగ, రాజకీ య రంగాల్లో సరైనా ప్రాతినిధ్యం దక్కలేదని పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ.. కాంగ్రెస్, బీజేపీ బీసీలను ఓటు బ్యాంకుగా మాత్ర మే చూస్తున్నా యని ఆరోపించారు. ఓట్ల కోసం హామీ లివ్వడం.. గద్దెనెక్కిన తర్వాత మరచిపో వడం పరిపాటిగా మారిందని మండిప డ్డారు. తమిళనాడు, పంజాబ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో చేపట్టిన కులగణన లోపభూయిష్టంగా ఉన్నదని విమర్శిం చారు. రాజ్యాంగం లోని మౌలిక అంశా లను విస్మరించ డంతో న్యాయపరమైన చిక్కులు ఎదురవుతున్నాయని తెలిపారు. మిగతా 3లో..

## కారుణ్య నియామకాలకు ఎసరు?



- కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి
- సర్కార్, యాజమాన్యం, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల తీరుపై వ్యతిరేకత 5లో..
- సింగరేణి వారికి ఇచ్చిన హామీని మరచిన ప్రభుత్వం

# కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి

- సెప్టెంబర్ 2 నుంచి చేపట్టే పోరుబాటకు కార్యకర్తలు సిద్ధమవ్వాలి
- కాంగ్రెస్ సర్కార్ దగాను ప్రజలకు వివరించాలి : పువ్వాడ అజయ్
- కేటీఆర్ రైతు రణభేరిని విజయవంతం చేయాలి : బండ, కంచర్ల
- బీఆర్ఎస్ పోరుబాటకు శ్రేణులు భారీగా తరలిరావాలి : చిరుమర్తి
- దోపిడీ, బ్లాక్‌మెయిలర్ పాలనను ప్రజలకు చెప్పాలి : బాజిరెడ్డి
- నాయకులు, కార్యకర్తలకు



### బీఆర్ఎస్ నేతల దిశానిర్దేశం

**హైదరాబాద్, ఆగస్టు 30 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపో వడంతో బీఆర్ఎస్ పోరుబాటకు సిద్ధమైంది. 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పి, వెయ్యి రోజులైనా ఏ ఒక్కటీ సంపూర్ణం గా నెరవేర్చకపోవడంతో సెప్టెంబర్2 నుంచి 8 వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు నిర్ణయించింది. ఇందులో భాగంగా బీఆర్ఎస్ నేతలు తమ తమ నియోజకవర్గాల్లో సన్నాహక సమావేశాలు ఏర్పాటుచేస్తున్నారు. ఆదివారం నల్లగొండ, ఖమ్మం, కామారెడ్డి జిల్లాల్లో సమావేశాలు నిర్వహించి పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ దగాను, వంచనను ప్రజలకు వివరించేందుకు బీఆర్ఎస్ పోరుబాట చేపట్టిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో జరిగిన సన్నాహక మిగతా 3లో..

## అమెరికాలో వరద బీభత్సం..



- 20 మందికి పైగా గల్లంతు

**న్యూఢిల్లీ, ఆగస్టు 30 :** అమెరికాలోని గ్రాండ్ కాన్యన్ నేషనల్ పార్కులో ఆకస్మిక వరదలు తీవ్ర విధ్వంసం సృష్టించాయి. బ్రైట్ ఏంజెల్ క్రీక్‌లో శనివారం మధ్యాహ్నం సుమారు 2:30 గంటలకు ఒక్కసారిగా వరద ఉధృతి పెరగడంతో 20 మందికి పైగా గల్లంతైనట్లు సమాచారం. ఉధృత ప్రవాహం కారణంగా.. పాదచారుల వంతెనలు, పెద్ద బండరాళ్లు, లోహ నిర్మాణాలు, ఇతర శిథిలాలు కొలరాడో నదిలోకి కొట్టుకుపోయాయి. వరద ప్రవాహం కారణంగా క్రీక్ రూపమే పూర్తిగా మారిపోయిన మిగతా 3లో..

## డిప్యూటీ సీఎం భట్టికి నిరసన సెగ



- చింతకానిలో కాన్వాయ్‌ని అడ్డగించిన దళిత మహిళలు
- మూడెకరాల భూమి కేటాయించాలని ఆందోళన
- రోడ్డుపై నుంచి మహిళలను చెదరగొట్టిన పోలీసులు
- ఆందోళనకారులను కలువకుండానే వెళ్లిపోయిన భట్టి 5లో..

## 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

- సర్క్యులర్ విడుదల చేసిన కార్యదర్శి





**హైదరాబాద్,ఆగస్ట్30 :** తెలంగాణ శాసనసభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి ముహూర్తం ఖరారైంది. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు అసెంబ్లీ కార్యదర్శి అధికారిక సర్క్యులర్ జారీ చేశారు. సెప్టెంబర్ 7న ఉదయం 10 గంటల నుంచి సభలు ప్రారంభమవుతాయని పేర్కొంటూ అసెంబ్లీ అధికారులు శాసనసభ సభ్యులతో పాటు శాసన మండలి సభ్యులకు కూడా సమాచారాన్ని అందిస్తూ సర్క్యులర్‌ను పంపించారు. తెలంగాణలో వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు సెప్టెంబర్‌లోనే నిర్వహిస్తామని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మిగతా 3లో..

## ట్రక్కును ఢీ కొట్టిన బస్సు.. ఆరుగురి మృతి





**గువాహటి, ఆగస్టు31:** అస్సాంలోని గువాహటి – సోనాపూర్ జాతీయ రహదారిపై నలగేదర వద్ద మినీ బస్సు.. ట్రక్కును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అదే రహదారిపై వెళ్తున్న వాహనదారులు వెంటనే ఖేత్రి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా మిగతా 3లో..

## మీర్జా రహ్మత్ బేగ్‌పై చర్యలు తీసుకోవాలి : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



## చిన్న నీటిపారుదల వ్యవస్థ పునరుద్ధరణకు రైతు కమిషన్ కీలక సిఫారసులు..



5లో..

## ప్రైవేటు ఆస్పత్రి నర్సు దారుణ హత్య

- హతమార్చిన బిహార్ మెకానిక్ సైనా ఉల్లా
- ఆపై మృతదేహంపై అత్యాచారానికి పాల్పడినట్లు అనుమానాలు
- నిందితుడిని అరెస్టు చేసి విచారిస్తున్న పహాడీషరీఫ్ పోలీసులు
- ఆస్పత్రికి సమీపంలోనే మెకానిక్ షాపులో పనిచేస్తున్న నిందితుడు



**హైదరాబాద్, ఆగస్టు 30:** హైదరాబాద్ సమీపంలోని పహాడీషరీఫ్ పోలీసు స్టేషన్ పరిధిలో ఒక నర్సు దారుణ హత్యకు గురయ్యారు. తుక్కుగూడలోని ప్రైమ్‌కేర్ ఆస్పత్రిలో పనిచేస్తున్న నర్సు శుక్రవారం రాత్రి తన విశ్రాంతి గదిలో హత్యకు గురయ్యారు. మొదట అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసిన పోలీసులు.. ఆమెను ప్రైమ్‌కేర్ ఆస్పత్రి సమీపంలోని ఒక మెకానిక్ షాపులో మెకానిక్‌గా పనిచేస్తున్న బిహార్‌కు చెందిన సైనా ఉల్లా దారుణంగా హత్యచేసినట్లు గుర్తించారు. ఆదివారం అతడిని అరెస్టు చేశారు. హత్య జరిగిన తీరును పోలీసువర్గాలు వెల్లడించాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలానికి చెందిన మృతురాలు ఈఏడాది జనవరిలో తుక్కుగూడలోని ప్రైమ్‌కేర్ ఆస్పత్రిలో నర్సుగా చేరింది. ఇక్కడ పనిచేసే నర్సుల కోసం ఆస్పత్రికి కొద్దిదూరంలో యాజమాన్యం విశ్రాంతి గదులను ఏర్పాటు చేసింది. శుక్రవారం రాత్రి విధులు ముగించుకున్న ఆమె.. తన గదికి వెళ్లి విశ్రాంతి మిగతా 3లో..

## మానసిక దివ్యాంగురాలిపై లైంగిక దాడి

- నల్లగొండ జిల్లా దామరచర్లలో ఘటన

**హైదరాబాద్, ఆగస్టు 30:** ఇంట్లో ఒంటరిగా ఉన్న మానసిక దివ్యాంగురాలిపై ఓ దుండగుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ అమానుష ఘటన నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. ఓ గ్రామానికి చెందిన మానసిక దివ్యాంగురాలు (52) తల్లితో కలిసి ఉంటోంది. 70 ఏళ్లకుపైగా వయసున్న ఆ తల్లి వైద్యం నిమిత్తం మిర్యాలగూడ ఆస్పత్రికి వెళ్లింది. దీన్ని గమనించిన ఓ దుండగుడు ఇంట్లోకి చొరబడి సదరు దివ్యాంగురాలిపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బాధితురాలు కేకలు వేయకుండా ఇనుప వైర్లను ఆమె మెడ, మిగతా 3లో..

# సెప్టెంబర్ 1వ తేదీన ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాక



బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల: వచ్చేనెల సెప్టెంబర్ 1వ తేదీన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, ఐదుగురు సభ్యులు జిల్లాలో పర్యటించ నున్నారు. చైర్మన్ బక్కి వెంక టయ్య, సభ్యులు కుస్రం నీలా దేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణి కుంట్ల ప్రవీణ్ మంగళ వారం ఉదయం రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి చేరుకొని, జిల్లా ఉన్నతాధికారులతో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు మంగళవారం ఉద యం 11.00 గంటలకు సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.

# వేములవాడ పట్టణ కాంగ్రెస్ నూతన కమిటీ




బలగం టీవీ,వేములవాడ: వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని పట్టణ అధ్యక్షుడు తూము మధు ఆదివారం ప్రకటించారు. పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నూతన కమిటీలో ఉపాధ్యక్షులుగా తోట రాజు, గుమ్మడి రాజేశం గౌడ్, బుట్టి రమేష్, చొప్పరి భాస్కర్, ఎస్. షబీర్, దూలం భూమేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శులుగా పల్లపు రాజేందర్, సిర్రం ప్రసాద్ యాదవ్, కోయల్కర్ మస్తాన్, ముప్పిడి శ్రీధర్, తాటికొండవాణి, షేక్‌సర్వర్ అలీ, కార్యదర్శులుగా పందిర్ల శారద, కాసరపు తిరుపతి గౌడ్, ముడపల్లి నీలమ్మ, ధాడి మల్లేశం, చెకుర్తి రమేష్, అక్కెనపల్లి నరేష్, బొండిల మహేష్, అడెపు మల్లేశం, మహమ్మద్ వలీలను నియమించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు తూము మధు మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని పట్టణంలో మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

# కొండ పోచమ్మ ఆలయానికి సిసి కెమెరా వితరణ

బలగం టీవీ, బోయినిపల్లి; రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరేం గ్రామానికి చెందిన రోమాల నరేష్-అశ్విని దంపతులు స్థానిక కొండ పోచమ్మ ఆలయంకు పదివేల రూపాయల విలువైన సీసీ కెమెరా వితరణ చేశారు. ఆదివారం ప్రదాన ఆలయం ముందు సీసీ కెమెరా బిగించారు. ఈ దంపతులు మొక్కు కింద సీసీ కెమెరా అందించారు. వీరికి అక్షయ్ రామ్, కూతురు వినయ్ శ్రీ, కుమారుడు విరాజ్ ఉన్నారు. సిసి కెమెరా ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ మల్లారెడ్డి, నాయకులు పులి హనుమాన్లు, నేరెళ్ల ఆంజనేయులు, జుట్టు తిరుపతి, నర్సింగ్ రోజు రాము, నర్సింగ్ రోజు నరేష్ తదితరులు ఉన్నారు.



## రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్‌గా గజ్జెల దేవరాజ్ ఏకగ్రీవ ఎన్నిక..



బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల: తెలంగాణ ఉద్యమకారుల రాజన్న సిరిసిల్ల జిల్లా జేఏసీ చైర్మన్‌గా గజ్జెల దేవరాజ్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. జిల్లా జేఏసీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు సమావేశమై నూతన కమిటీ ఏర్పాటుపై చర్చించారు. అనంతరం చైర్మన్‌గా గజ్జెల దేవరాజ్ పేరును ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ గజ్జెల దేవరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఉద్యమకారులకు ప్రభుత్వం అందించాల్సిన హక్కులు, సంక్షేమ పథకాలు, తగిన గౌరవాన్ని సాధించేందుకు జేఏసీ తరపున నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులను ఏకతాటిపైకి తీసుకువచ్చి, వారి సమస్యలను సమగ్రంగా సేకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఉద్యమకారుల సంక్షేమం, హక్కుల సాధన కోసం జేఏసీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.గజ్జెల దేవరాజ్‌ను జిల్లా జేఏసీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంపై తెలంగాణ ఉద్యమకారులు, జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు.

# వేములవాడ ఉమ్మడి మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా ఎడపల్లి శేఖర్ మాదిగ ఏకగ్రీవం



బలగం టీవీ,వేములవాడ: వేములవాడ ఉమ్మడి మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నికలు సామల్ల ప్రతాప్ మాదిగ అధ్యక్షతన నిర్వహించగా,వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవునూరి ప్రభాకర్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎడపల్లి శేఖర్ మాదిగ, అధికార ప్రతినిధిగా సందేల సత్తయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా పొత్తూరి దేవరాజు మాదిగ, గుడిసె అరుణ్ మాదిగ ,ఉపాధ్యక్షులుగా రాగటి మధు మాదిగ, మల్లారం లక్ష్మిరాజం మాదిగ, గొర్రె మైసయ్య మాదిగ, కోశాధికారిగా నేదూరి అనిల్ కుమార్ మాదిగ,కార్యదర్శులుగా మల్లారం తిరుపతి మాదిగ, కోలపురి రాజమల్లు మాదిగ, జింక శ్రీనివాస్ మాదిగ, పొత్తూరి సురేష్ మాదిగ, సహాయ కార్యదర్శులుగా సంద్రగిరి హనుమ్మ మాదిగ, ఉల్లెందుల నరేష్ మాదిగ, ఎడపల్లి గంగరాజు మాదిగ, మ్యాకల శంకర్ మాదిగ, గుడిసె నాగరాజు మాదిగలను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యుడిగా లక్కే శ్రీనివాస్ మాదిగ ఎన్నికయ్యారు.అదేవిధంగా ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా నేదూరి బాబు మాదిగ, అధికార ప్రతినిధిగా గుడిసె శ్రీకాంత్ మాదిగ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆవునూరి ప్రభాకర్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ బలోపేతానికి నూతన కమిటీ సభ్యులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. మాదిగల హక్కుల సాధన కోసం సంఘటితంగా పనిచేస్తూ, ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నమిలిగొండ శంకర్, గుడిసె మనోజ్ కుమార్, లింగంపల్లి కిరణ్, చంద్రగిరి ప్రశాంత్, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి జింక శ్రీధర్‌తో పాటు వేములవాడ ఉమ్మడి మండలంలోని గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు, కుల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం

- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునిగెల రాజు



బలగం టీవీ, తంగళ్ళపల్లి : ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునిగెల రాజు అన్నారు. తంగళ్ళపల్లి మం డలం తాడూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు భూమి పూజ నిర్వహిం చారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునిగెల రాజు మాట్లాడుతూ పేదలపై ఆర్థిక భారం పడకుండా ఇళ్ల నిర్మాణ సామగ్రి ధరలను తగ్గిస్తూ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సిమెంట్, ఇసుక తదితర నిర్మాణ సామగ్రి ధరలను తగ్గిస్తూ జీఓ విడుదల చేసిందని, ఇది పేదల ప్రభుత్వం,పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎలాంటి అవకతవకలు, అక్రమ వసూళ్లకు తావులేదని స్పష్టం చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్లు మంజూరవుతాయని తెలిపారు.ఇళ్ల మంజూరు పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మవద్దని, దళారులను నమ్మి మోసపోవద్దని లబ్ధిదారులకు సూచించారు. ఇల్లు లేని పేదలకు సొంతింటిని అందించి వారి ఆత్మగౌరవాన్ని పెంచడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన ఉద్దేశమన్నారు.ఈ కార్యక్రమంలో సర్ కోఆర్డినేటర్ టోనీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరాళ్ల నర్సింగం, సర్పంచ్ సాధి, డైరెక్టర్ శైలజ, సెక్రటరీ కవిత, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, బండి పర్శరం, చేనామనేని ప్రశాంత్, రాజలింగం, ఎగుర్ల ప్రశాంత్, గుగిళ్ల భారత్, శ్రీరామ్, మిరాల శ్రీనివాస్, రంగు శ్రీనివాస్, రవి, ప్రేమ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, స్థానికులు పాల్గొన్నారు.

# చిన్న నీటిపారుదల వ్యవస్థ పునరుద్ధరణకు రైతు కమిషన్ కీలక సిఫారసులు..





బలగం టీవీ, హైదరాబాద్: రాష్ట్రంలో చిన్న నీటిపారుదల వ్యవస్థపై వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని కలిసి నివేదిక అందించింది. నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే సాంకేతిక యూనిట్లతో చిన్న నీటిపారుదల వ్యవస్థను తిరిగి ఏర్పాటు చేయాలని కమిషన్ తన నివేదికలో సూచించింది.తెలంగాణ వ్యవసాయ - రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి నేతృత్వంలో సభ్యులు రాములు నాయక్, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, గంగాధర్, ఎం. భవానీరెడ్డి ముఖ్యమంత్రి ని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి నివేదిక అందించారు. కమిషన్ సిఫారసులపై ముఖ్యమంత్రి వారితో చర్చించారు. పంటల మార్పిడి, ఉద్యానవన పంటల సాగు పెంపు, ఎఫ్‌పీవోల ఏర్పాటు వంటి అంశాలపై కమిషన్ దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు.రాష్ట్రంలో చిన్న నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరచడానికి నివేదికలో కమిషన్ ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేసింది. చిన్న, పెద్ద నీటిపారుదల వనరులను కలిపే కమాండ్ ఏరియా ఆధారిత నిర్వహణ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని సూచించింది. చెరువుల పరిరక్షణకు ప్రత్యేకంగా చిన్న నీటిపారుదల చట్టం రూపొందించాలని, చెరువుల ఫుల్ ట్యాంక్ లెవల్ (ఫీూ) సరిహద్దులను తక్షణం గుర్తించి ఆక్రమణలను తొలగించి పరిరక్షించాలని సూచించింది. తెలంగాణలో నీటి భద్రత, వ్యవసాయ స్థిరీకరణ, గ్రామీణ జీవనోపాధుల అభివృద్ధికి చెరువుల పునరుద్ధరణ అత్యంత అవసరమని తెలిపింది. గడిచిన రెండేళ్ల కాలంలో రైతు కమిషన్ చేపట్టిన కార్యక్రమాలు, ప్రభుత్వానికి అందించిన సూచనలను కమిషన్ ప్రతినిధి బృందం వివరించింది. కమిషన్ పనితీరుపై ముఖ్యమంత్రి సంతృప్తిని వ్యక్తం చేశారు.

## వేములవాడ ఉమ్మడి మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక..



బలగం టీవీ, వేములవాడ: వేములవాడ ఉమ్మడి మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నికలను సామల్ల ప్రతాప్ మాదిగ సభాధ్య క్షతన నిర్వహించారు. వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవునూరి ప్రభాకర్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా ఎడపల్లి శేఖర్ మాదిగ, అధికార ప్రతినిధిగా సందేల సత్తయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా పొత్తూరి దేవరాజు మాదిగ, గుడిసె అరుణ్ మాదిగ, ఉపాధ్యక్షులుగా రాగటి మధు మాదిగ, మల్లారం లక్ష్మిరాజం మాదిగ, గొర్రె మైసయ్య మాదిగ, కోశాధికారిగా నేదూరి అనిల్ కుమార్ మాదిగ, కార్యదర్శులుగా మల్లారం తిరుపతి మాదిగ, కోలపురి రాజమల్లు మాదిగ, జింక శ్రీనివాస్ మాదిగ, పొత్తూరి సురేష్ మాదిగ, సహాయ కార్యద ర్శులుగా సంద్రగిరి హనుమ్య మాదిగ, ఉల్లెందుల నరేష్ మాదిగ, ఎడపల్లి గంగరాజు మాదిగ, మ్యాకల శంకర్ మాదిగ, గుడిసె నాగరాజు మాదిగ, కార్యవర్గ సభ్యులుగా లక్కే శ్రీనివాస్ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవునూరి ప్రభాకర్ మాదిగ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ బలోపేతానికి నూతన కమిటీ సభ్యులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. మాదిగల హక్కుల సాధన కోసం సంఘటితంగా పనిచేస్తూ, ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ సభ్యులు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, అణగారిన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు.ఎంజూ మండల అధ్యక్షులుగా నేదురి బాబు మాదిగ అధికారప్రతినిధిగా గుడిసె శ్రీకాంత్ మాదిగ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నమిలిగొండ శంకర్, గుడిసె మనోజ్ కుమార్ లింగంపల్లి కిరణ్, చంద్రగిరి ప్రశాంత్,జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ జింక శ్రీధర్ వేములవాడ ఉమ్మడి మండల గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు కుల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## (మొదటిపేజీ తరువాయి)

## ఇరాన్ లారక్ ఐలాండ్‌పై అమెరికా దాడులు..

మీడియా తెలిపింది. దాడికి కచ్చితమైన స్పందన ఉంటుందని, భారీ మూల్యం తప్పదని ఐఆర్‌జీసీ హెచ్చరించినట్లు పేర్కొంది. లారక్ ఐలాండ్ హోర్ముజ్ ఐలాండ్‌కు దక్షిణాన, కేశమ్ ఐలాండ్‌కు ఉత్తరాన ఉంది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు లారక్ 1100 కిలోమీటర్ల దూరంలో ఉంది.

## అఖిలేశ్ సీఎం కావాలంటే అసదుద్దీన్ మద్దతు అవసరం

ఎస్పీ అధినేత తన ఎన్నికల అవకాశాలను బలోపేతం చేసుకోవాలంటే ఓవైసీ పార్టీతో సహకారం అవసరమని సూచించారు.అంతేగాక అఖిలేశ్ యాదవ్ తన సొంత సామాజిక వర్గం మద్దతుపైనా దృష్టి సారించాలని చౌహాన్ సలహా ఇచ్చారు. ఆ వర్గంలోని కొంతమంది బీజేపీ వైపు మళ్లుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందు వివిధ సామాజిక వర్గాలకు చెందిన ఓటర్లను ఏకం చేసేందు కు యూపీ రాజకీయ పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ తరుణంలో ఏఐఎంఐఎం నేత వ్యాఖ్యలు వెలువడ్డాయి. వెనుకబడిన వర్గాలు, దళితులు, మైనారిటీల చుట్టూ తమ రాజకీయ వ్యూహాన్ని రూపొందించడానికి సమాజ్‌వాదీ పార్టీ ప్రయత్నిస్తున్నది.

## కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి

సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ 2 నుంచి 8వరకు అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్ర మాల్లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని నల్లగొండ జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 3న మిర్యాలగూడకు కేటీఆర్ రాకపై ఆదివారం కంచర్ల క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశంలో వారు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బండ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనా వైఫల్యంపై ప్రజలకు పూర్తిగా అర్థమైందని, కేసీఆర్ నాయకత్వంలోనే సంక్షేమం, అభివృద్ధి జరిగాయనే ఆలోచనలో ప్రజలు ఉన్నారని, దాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉన్నదని సూచించారు.మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ పిలుపు మేరకు నియోజకవర్గంలో నిర్వహించే వారం రోజుల కార్యాచరణలో బీఆర్ఎస్ శ్రేణులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పోరుబాటకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజాసమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, 420 హామీలు అమలుచేస్తామని చెప్పి మోసగించిందని తెలిపారు.కాంగ్రెస్ పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో జరిగిన సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ దుర్మార్గపు పాలనతో ప్రజలు విసిగిపోయారని తెలిపారు. రాష్ట్రంలో దోపిడీ, బ్లాక్‌మెయిలర్ పాలన సాగుతున్నదని, ఈ విషయాన్ని పోరుబాటలో ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, గ్యారెంటీలపై ప్రజలకు వివరించాలని సూచించారు.

## 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

గత బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై సభలో విస్తృతంగా చర్చకు సిద్ధమని ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. అంతేకాకుండా మాజీ సీఎం కేసీఆర్ కూడా అసెంబ్లీకి వచ్చి ఈ చర్చలో పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సాగునీటి ప్రాజెక్టులు తదితర అంశాలను లోతుగా చర్చించే అవకాశం ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం మారిన రాజకీయ పరిణామాలు, రగులుతున్న సామాజిక అంశాల నేపథ్యంలో సెప్టెంబర్ 7 నుంచి ప్రారంభమయ్యే ఈ అసెంబ్లీ సమావేశాలు రాష్ట్ర రాజకీయాల్లోనే అత్యంత కీలకంగా మారనున్నాయి.

## ట్రక్కును ఢీ కొట్టిన బస్సు.. ఆరుగురి మృతి

ఉందని వైద్యులు వెల్లడించారు.ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మినీ బస్సు.. గుంతలో పడడంతో టైరు పగిలింది. దీంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోయి.. ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీ కొట్టినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉందన్నారు. ఈ మినీ బస్సు నాగావ్ నుంచి గువాహటికి వెళ్తుండగా.. ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు వివరించారు.

## అమెరికాలో వరద బీభత్సం..

దృశ్యాలు వీడియోల్లో కనిపిస్తున్నాయి. గల్లంతైన వారి ఆచూకీ కోసం అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు.వరద ప్రభావిత ప్రాంతం నుంచి ఫాంటమ్ రాంచ్‌లో ఉన్న 62 మందిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలపై అధికారిక సమాచారం వెలువడలేదు. అయితే భారీ వర్షాల కారణంగా మరిన్ని ఆకస్మిక వరదలు, శిథిలాల ప్రవాహాలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. నష్టాన్ని అంచనా వేసేందుకు బ్రైట్ ఏంజెల్ క్యాంప్‌గ్రౌండ్, ఫాంటమ్ రాంచ్, నార్త్ కైబాబ్ ట్రైల్‌లోని కొన్ని ప్రాంతాలను మూసివేయడంతో పాటు కొలరాడో నదిపై రాఫ్టింగ్ యాత్రలను కూడా తాత్కాలికంగా నిలిపివేశారు.

## ప్రైవేటు ఆస్పత్రి నర్సు దారుణ హత్య

తీసుకుంటోంది. ఆ గదిలో మృతురాలితోపాటు మరో నర్సు కూడా ఉంటుండగా.. ఆమె ఆ సమయంలో విధుల్లో ఉంది. మిగతా గదుల్లోనూ ఎవరూ లేరు. అది గమనించిన నిందితుడు.. కిటికీ ద్వారా గదిలోకి ప్రవేశించాడు. మృతురాలు గమనించేలోపే ఆమెపై అత్యాచారానికి యత్నించాడు. భయకంపితురాలైన ఆమె కేకలు వేస్తూ ప్రతిఘటించటంతో సైనా ఉల్లా.. ఆమె గొంతు నులిమి దారుణంగా హత్యచేశాడు.

## మానసిక దివ్యాంగురాలిపై లైంగిక దాడి

కాళ్లకు బిగించి ఈ దారుణానికి ఒడిగట్టాడు. కొద్ది సేపటి తర్వాత ఇంటికి వచ్చిన తల్లి, కుమార్తె పరిస్థితిని చూసి కేకలు వేసింది. స్థానికులు వచ్చి బాధితురాలి మెడ, కాళ్లకు బిగించిన ఇనుప వైర్లను తొలగించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సదరు మహిళను చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. క్లూస్‌టీం ఆధారాలు సేకరించగా, నిందితుడిగా భావిస్తున్న ఒకరిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనపై సీఐ పీఎన్‌డీ ప్రసాద్ దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## 31 వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభం

### నిర్వాసితుల కోసం రూ.4.07 కోట్ల నిధుల విడుదల

### ఉత్తర్వులు జారీ చేసిన ఎపి ప్రభుత్వం

అమరావతి,ఆగస్ట్30 : వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం ఈ నెల 31న జరగనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలను వారి పునరావాస కాలనీలకు స్వచ్ఛందంగా తరలించేందుకు తక్షణ ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది. ఇందుకోసం ప్రభుత్వం రూ. 4.07 కోట్ల నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నిర్వాసిత కుటుంబాలకు అవసరమైన సౌక ర్యాలు కల్పించడంలో భాగంగా పశువుల దాణా, నిత్యావసర సరుకులు, మహిళలకు ప్రత్యేక కిట్లను అందిం చనుంది. వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోని 10 గ్రామా లకు చెందిన నిర్వాసిత కుటుంబాల వద్ద ఉన్న పశువులకు 30 రోజుల పాటు దాణా అందించనున్నారు. మొత్తం 4,933 పశువులకు దాణా అందించేందుకు రూ. 65.8 లక్షలు కేటాయించారు. ఇందుకోసం మొత్తం 295.98 మెట్రిక్ టన్నుల దాణా అవసరమని అధికారులు అంచనా వేశారు. నిర్వాసిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించేందుకు ప్రభుత్వం రూ. 2.81 కోట్లు కేటాయించింది. మొత్తం 10,000 మందికి నిత్యావసర సరుకుల కిట్లను అందించనున్నారు. ఒక్కో కిట్ విలువ రూ. 2,818గా నిర్ణయించారు. ఈ కిట్‌లో 25 కిలోల బియ్యం, కిలో పప్పు, కిలో చక్కెర, లీటర్ వంటనూనె, 2 కిలోల ఉల్లిపాయలు, 2 కిలోల బంగాళాదుంపలు ఉంటాయి. నిర్వాసితులు కొత్త ఇళ్లలోకి ప్రవేశించే సందర్భంగా మహిళలకు ప్రత్యేకంగా కిట్లను అందించనున్నారు. మొత్తం 6,000 కిట్లు పంపిణీ చేయనున్నారు. ఒక్కో కిట్ విలువ రూ. 1,000గా ఉంటుంది. ఇందులో చీర, గాజులు, పసుపు, కుంకుమ ఉంటాయి. ఇందుకోసం ప్రభుత్వం రూ. 60 లక్షలు కేటాయించింది. పశువుల దాణా, నిత్యావసర సరుకుల కిట్లు, మహిళలకు ప్రత్యేక కిట్ల కోసం కలిపి ప్రభుత్వం మొత్తం రూ. 4.068 కోట్లు మంజూరు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో అధికారులు ఈ చర్యలు చేపట్టారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలను వారి పునరావాస కాలనీలకు సురక్షితంగా, సౌకర్యవంతంగా తరలించేందుకు ప్రభుత్వం ఈ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే నిర్వాసితులకు పరిహారం కింద ప్రభుత్వం రూ. 768 కోట్లు అందించినట్లు అధికారులు తెలిపారు.

## ఏకగ్రీవంగా మండల నూతన రెడ్డి సంఘ కార్యవర్గం..



బలగంటీవీ, ఇల్లంతకుంట: రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల రాజాబహుదూర్ వెంకట్ రాంరెడ్డి రెడ్డి సంఘం ఎనికలు ఆదివారం రోజు ప్రైవేట్ ఫంక్షన్ లో రెడ్డి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కంకణాల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ సమావేశా నికి ముఖ్య అతిథిగా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి హాజరై సంగ సభ్యుల ఆమోదంతో నూతన మండల రెడ్డి సంగ కార్యవర్గం ను ఎకగ్రివంగా ఆమోదించారు. అధ్యక్షులుగా ఉమ్మంతుల మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గడ్డం రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా చిలువేరు సంతోష్ రెడ్డి, పారుపల్లి దేవేందర్ రెడ్డి, బూంపెల్లి రవీందర్ రెడ్డి, జా యింట్ సెక్రటరీ లుగా కంది శ్రీనివాస్ రెడ్డి, కేతిరెడ్డి మల్లా రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కోశాధికారిగా అయ్యన్నగారి హరికృష్ణ రెడ్డి, కార్యవర్గ సభ్యులు గా పందుగ ఎల్లారెడ్డి, బోద కమలాకర్ రెడ్డి, సంజీవ రెడ్డి, రవీందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సంఘ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లాలోనే ఇల్లంతకుంట మండల రెడ్డి సంఘాన్ని మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. సెప్టెంబర్ 8న ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన నిరసన ధర్నాను విజయవంతం చేయాలన్నారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. సంగభవననికి తనవంతుగా పదిలక్షల రూపాయలు భవనం కోసం విరాళంగా అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు తుముకుంట రాజేందర్ రెడ్డి, కట్ట నరసింహా రెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## మీర్జా రహ్మాత్ బేగ్‌పై చర్యలు తీసుకోవాలి : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్


- బాధితులకు న్యాయం జరిగేలా అసదుద్దీన్ ఒవైసీ చొరవ చూపాలని డిమాండ్..




బలగం టీవీ, హైదరాబాద్: ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రహ్మాత్ బేగ్‌పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో బాధితులకు న్యాయం జరిగేలా ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తక్షణమే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.బాధితులను అసదుద్దీన్ ఒవైసీ స్వయంగా డీజీపీ లేదా పోలీస్ కమిషనర్ వద్దకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. బాధితుల వద్ద ఉన్న ఆధారాలను పోలీసు ఉన్నతాధికారులకు అందజేసి, మీర్జా రహ్మాత్ బేగ్‌పై చట్టపరమైన కేసు నమోదు చేయించి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు.బాధితులకు అండగా నిలిచి, వారి ఫిర్యాదులను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అందుబాటులో ఉన్న ఆధారాల ఆధారంగా సమగ్ర దర్యాప్తు జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.ఈ వ్యవహారంలో బాధితులకు న్యాయం జరిగేలా అసదుద్దీన్ ఒవైసీ వెంటనే స్పందించి, పోలీసు అధికారులను కలిసి తగిన చర్యలు తీసుకునేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

## మంచుకొండల మాటున వినబడని ఘోష

పత్తిపాటి మంజుల.
బలగం టీవీ, ఆలేరు:



భారతదేశానికి హిమాలయాలు
కేవలం మంచుకొండలు కావు...
దేశానికి సహజ కవచాలు,
నదులకు జీవనధారలు,
వాతావరణానికి సమతుల్యాలు,
భారత భూభాగానికి
ప్రకృతి
ప్రసాదించిన ప్రాణాధారాలు..!
మనం చూస్తున్న హిమాలయాలు
కేవలం పర్యాటక
ప్రదేశాలు కావు...
తరతరాల భవిష్యత్తుకు
ప్రకృతి రాసిన భద్రతా పుటలు..!
కానీ మనకు రక్షణ కవచంలా ఉన్న
హిమాలయాల ఒడిలోకి వెళ్లి,
వినోదం పేరుతో విచ్చలవిడిగా
ప్రకృతి ఒడిని చెరిపేసి...
ప్రమాదాన్ని పిలిచింది మనమే..!
ఇది ట్రైలర్ మాత్రమేనని
ప్రకృతి చెబుతున్నా...
చెవిటివారిలా నటిస్తూ
చోద్యం చూస్తున్నది మనమే..!
హిమశిఖరాలు కరుగుతున్నాయంటే
హెచ్చరిక కాదా మనకు..?
ప్రకృతి కన్నెర్ర చేస్తున్నా
కనీసం సోయి ఉందా మనకు..?
నేపాల్‌లో నేడు ప్రకృతి ప్రకంపన..!
రేపు మన వంతు ఈ విధ్వంస వేదన..!
అందుకే ఇకనైనా మేల్కొందాం...
మొక్కలను నాటుదాం...
అడవులను కాపాడుదాం...
హిమాన్ని కాపాడుదాం...
భావితరాలకు కానుకగా ఇద్దాం...

రచన పత్తిపాటి మంజుల
9347042218

## పేదల సొంతింటి కలకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం..




- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునిగెల రాజు

బలగం టీవీ, తంగళ్ళపల్లి: ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునిగెల రాజు అన్నారు. తంగళ్ళపల్లి మండలం తాడూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునిగెల రాజు మాట్లాడుతూ పేదలపై ఆర్థిక భారం పడకుండా ఇళ్ల నిర్మాణ సామగ్రి ధరలను తగ్గిస్తూ ప్రభుత్వం చర్యలు చేపట్టిం దన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సిమెంట్, ఇసుక తదితర నిర్మాణ సామగ్రి ధరలను తగ్గిస్తూ జీఓ విడుదల చేసిందని, ఇది పేదల ప్రభుత్వం,పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోం దన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎలాంటి అవకతవకలు, అక్రమ వసూళ్లకు తావులేదని స్పష్టం చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్లు మంజూరవుతాయని తెలిపారు.ఇళ్ల మంజూరు పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మవద్దని, దళారులను నమ్మి మోసపోవద్దని లబ్ధిదారులకు సూచించారు. ఇల్లు లేని పేదలకు సొంతింటిని అందించి వారి ఆత్మగౌరవాన్ని పెంచడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో సర్ కోఆర్డినేటర్ టోనీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరాళ్ల నర్సింగం, సర్పంచ్ సాధి, డైరెక్టర్ శైలజ, సెక్రటరీ కవిత, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, బండి పర్శరం, చేనామనేని ప్రశాంత్, రాజలింగం, ఎగుర్ల ప్రశాంత్, గుగిళ్ల భారత్, శ్రీరామ్, మిరాల శ్రీనివాస్, రంగు శ్రీనివాస్, రవి, ప్రేమ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, స్థానికులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి వ్యవహారంపై ఎథిక్స్ కమిటీ పరిశీలన

### వచ్చే సమావేశానికి కడియంను కూడా పిలవాలని నిర్ణయం



హైదరాబాద్,ఆగస్ట్30 : శాసనసభ ఎథిక్స్ కమిటీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అం శంపై చర్చ జరిగింది. ఛైర్మన్ రేవూరి ప్రకాశ్‌రెడ్డి అధ్యక్షతన ఎథిక్స్ కమిటీ సమావేశ మైంది. ఈ భేటీలో పలు పార్టీలకు చెందిన సభ్యులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డిపై చేసిన అభి యోగాలు తొలగించాలని బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ సమావేశాల్లో కడియం శ్రీహరిని ఉద్దేశించి చేయి చూపించి బెదిరించారని, అసభ్య పదజాలంతో దూషించారని కౌశిక్‌రెడ్డిపై కాంగ్రెస్ సభ్యులు రెండు అభియోగాలు మోపారు. వీడియోలో సైగలు తప్ప వాయిస్ లేదని, ఇతర సభ్యుల వ్యాఖ్యలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. వివరణ చెప్పుకోవడానికి కౌశిక్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ సభ్యులు కోరారు. మరోవైపు.. సభా హుందాతనాన్ని గౌరవించాలని కాంగ్రెస్ సభ్యులు పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దంటే కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కౌశిక్‌రెడ్డిపై అభియోగాలు వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్, భాజపా సభ్యులు ప్రతిపాదించారు. ఎథిక్స్ కమిటీలో కూడా భాజపా, బీఆర్ఎస్ కలిసే పనిచేస్తున్నాయని కాంగ్రెస్ సభ్యులు ఆరోపించారు. వచ్చే సమావేశానికి కౌశిక్‌రెడ్డి, కడియం శ్రీహరిని పిలవాలని ఎథిక్స్ కమిటీ నిర్ణయించింది.

## ఆసియా క్రీడల ముంగిట భారత బృందానికి షాక్

### ప్రాక్టీస్‌లో గాయంతో నీరజ్ చోప్రా పోటీలకు దూరం

న్యూఢిల్లీ,ఆగస్ట్ 30 : ఆసియా క్రీడల ముంగిట భారత బృందానికి షాక్ తగిలింది. జావెలిన్ స్టార్ నీరజ్ చోప్రా గాయపడ్డాడు. శిక్షణ సమయంలో అతడి చీలమండ లిగమెంట్‌కు గాయమైంది. దీంతో సెప్టెంబరులో జరగనున్న ఆసియా క్రీడలకు దూరం కానున్నాడు. ఈ విషయాన్ని నీరజ్ చోప్రా శనివారం సోషల్ మీడియా ద్వారా తెలియజేశాడు. ఎంతో కష్టపడిన తర్వాత లుసానె డైమండ్ లీగ్‌లో ఈ సీజన్‌లో అత్యుత్తమ (88.05 మీటర్లు)త్రోను అందుకున్నట్లు అనిపించింది. దురదృష్టవశాత్తు ఆ తర్వాత కొద్ది కాలానికే శిక్షణ సమయంలో నా చీలమండ వద్ద లిగమెంట్ చిట్లిపోయింది. వైద్యుడితోపాటు నా టీమ్‌తో చర్చించిన అనంతరం ఈ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను. ఇది నిరాశ కలిగించే విషయం. నా ఆటలో రిథమ్‌ను అందుకునే దశకు చేరుకున్నానని భావిస్తున్న తరుణంలో ఇలా జరగడం బాధాకరం. ఇప్పుడు నా దృష్టి పూర్తిగా కోలుకోవడం, మరింత దృఢంగా తిరిగి రావడంపైనే ఉంది‘ అని నీరజ్ చోప్రా పేర్కొన్నాడు. ఈ గాయం కారణంగా సెప్టెంబరు 5న బ్రసెల్స్‌లో జరగనున్న డైమండ్ లీగ్ ÷నైల్‌కు కూడా నీరజ్ దూరంకానున్నాడు. సెప్టెంబరు 11 నుంచి 13 వరకు జరగనున్న ప్రపంచ అ÷-లథెటిక్స్ అల్టిమేట్ ఛాంపియ న్‌షిప్స్‌లోనూ పాల్గొనడం లేదు. ఆసియా క్రీడలు సెప్టెంబరు 19 నుంచి జపాన్‌లో ప్రారంభంకానున్న విషయం తెలిసిందే.

## ఉద్యమకారుల రుణం తీర్చుకోవడం బాధ్యత

### సిఎం రేవంత్‌కు నివేదిక ఇచ్చిన కమిటీ

హైదరాబాద్,ఆగస్ట్30: తెలంగాణ ఉద్యమకారుల రుణం తీర్చుకో వడం ప్రభుత్వ బాధ్యత అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ముఖ్య మంత్రితో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ భేటీ అయింది. కమిటీ సభ్యులు కేశవరావు, కోదండరామ్, రాములునాయక్, మోతె శోభన్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీలతో జరిపిన సంప్రదింపుల వివరాలతో కూడిన నివేదికను సీఎంకు అందజేశారు. ఉద్యమకారుల గుర్తింపు కసరత్తును జాప్యం లేకుండా పూర్తి చేయాలని సీఎం వారికి సూచించారు. ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేసి డిజిటల్ దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇచ్చేందుకు, పింఛన్, హెల్త్‌కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నట్లు కమిటీ వెల్లడించింది.

## సంపాదకీయం

# నేపాల్‌లో సవాల్‌గా సహాయక చర్యలు !

నేపాల్‌ను అతలాకుతలం చేసిన భారీ ఆకస్మిక వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఇప్పుడా చిన్న దేశం కోలుకోవడానికి సవత్సరాలు పట్టవచ్చు. ఊళ్లకు ఊళ్లు ధ్వంసం కావడంతో మళ్లీ పునర్నిర్మాణం అతిపెద్ద సమస్యగా మారింది. కేవలం టూరిజం ప్రధాన వనరుగా ఉన్న నేపాల్ ఆర్థికంగా పెద్దగా బలపడడ్ దేశం కాదు. మౌళిక వసతులు అంతంత మాత్రమే. ఈ క్రమంలో తొలుతు బురద తొలగింపు, గల్లంతయిన వారి గుర్తింపు ప్రధాన సమస్యగా మారింది. వరదల కారణంగా మృతుల సంఖ్య 600 దాటగా, మరో 2,500 మందికి పైగా ఆచూకీ లేకుండా పోయారు. దీంతో సహాయక చర్యలకు మరో పెద్ద సమస్య ఎదురైంది. వరదల్లో మరణించిన వారి మృతదేహాలను భద్రపరిచేందుకు దేశంలోని మార్చురీల్లో సరిపడా స్థలం లేకపోవడంతో అధికారులు తాత్కాలిక ఏర్పాట్లు చేస్తున్నారు. భారత్, చైనా మధ్య ఉన్న భూపరివేష్టిత దేశమైన నేపాల్‌లోని మార్చురీలన్నింటి కలిపి సామర్థ్యం సుమారు 350 మృతదేహాలు మాత్రమే. అయితే మృతుల సంఖ్య ఇప్పటికే 600 దాటడంతో ఆసుపత్రులు, మార్చురీలు మృతదేహాలను భద్రపరచడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. వరదల తర్వాత కూడా 2,500 మందికి పైగా గల్లంతైనవారు ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. గల్లంతైన వారి కుటుంబ సభ్యులు వచ్చి తమ బంధువులను గుర్తించే వరకు మృతదేహాలను భద్రపరిచేందుకు ప్రభుత్వం తాత్కాలిక కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. నేపాల్ పోలీస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, సహాయక బృందాలు మృతదేహాలను వెలికితీసిన వెంటనే వాటి క్లోజ్‌అప్ ఫొటోలను తీస్తున్నారు. మృతదేహం స్పష్టంగా కనిపించకపోతే ముందుగా శుభ్రం చేసి, అనంతరం బాడీ బ్యాగ్‌కు ప్రత్యేక గుర్తింపు ట్యాగ్‌ను అమర్చుతున్నారు. ఆ తర్వాత వాటిని తాత్కాలిక భద్రపరిచే కేంద్రాలకు తరలిస్తున్నారు. ఈ తాత్కాలిక కేంద్రాల్లో ఉష్ణోగ్రతను సుమారు 0 డిగ్రీల వద్ద ఉంచేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గల్లంతైన వారి బంధువులు సమాచారం కోసం వచ్చినప్పుడు, ఇప్పటివరకు వెలికితీసిన మృతదేహాల ఫొటోలను వారికి చూపిస్తున్నారు. కుటుంబ సభ్యులు తమ బంధువును గుర్తిస్తే, అవసరమైన అధికారిక ప్రక్రియలను పూర్తి చేసిన అనంతరం మృతదేహాన్ని వారికి అప్పగిస్తున్నారు. మృతదేహాల గుర్తింపులో ఇబ్బందులు ఎదురవుతున్న కారణంగానే ఈ విధానాన్ని అనుసరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఫింగర్ ప్రింట్, డిఎన్ఎ నమూనాల సేకరణ ముఖం ద్వారా గుర్తింపు సాధ్యం కాని మృతదేహాల విషయంలో పోలీసులు ఇప్పుడు వేలిముద్రలు, ఇతర నమూనాలను సేకరిస్తున్నారు. బంధువులు వెంటనే గుర్తించలేని పరిస్థితుల్లో కూడా భవిష్యత్తులో శాస్త్రీయ పద్ధతుల ద్వారా మృతదేహాల ను గుర్తించేందుకు ఈ నమూనాలు ఉపయోగ పడతాయి. బంధువులు లభించకపోయినా లేదా మృతదేహాన్ని గుర్తించలేకపోయినా వాటిని నిరవధికంగా నిల్వ ఉంచడం సాధ్యం కాదు. అందుకే ముందుగానే వేలిముద్రలు, డిఎన్ఎ నమూనాలు సేకరించి,మార్గదర్శకాల ప్రకారం స్థానిక అధికారుల సహకారంతో మృతదేహాలను ట్యాగ్‌లతో నిర్దేశిత ప్రదేశాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మృతదేహాల నిర్వహణ కోసం నేపాల్‌లో 2021 ప్రత్యేక చట్టం అమల్లో ఉన్నాయి. జిల్లా పోలీస్ చీఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీలు గుర్తు తెలియని, బంధువులు ఎవరూ కలెయిమ్ చేయని మృతదేహాలను నిర్వహిస్తాయి. అయితే ప్రస్తుతం వరుసగా మృతదేహాలు వస్తుండటంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారిందని అధికారులు చెబుతున్నారు. దీంతో జిల్లా స్థాయి కమిటీలు కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటున్నాయి. వరదల్లో గల్లంతైన 2,500 మందికి పైగా వ్యక్తుల కోసం సహాయక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. ప్రస్తుతం అధికారికంగా మృతుల సంఖ్య 616కి చేరినట్లు సమాచారం. సహాయక చర్యలు కొనసాగుతున్న కొద్దీ మరిన్ని మృతదేహాలు వెలికితీయడంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. పరిస్థితి తీవ్రంగా మారడంతో నేపాల్ విదేశీ సహాయాన్ని స్వీకరించేందుకు అంగీకరించింది. ముఖ్యంగా భారత్, చైనాకు చెందిన సెర్చ్ అండ్ రెస్క్యూ బృందాలు స్థానిక అధికారులకు సహాయం చేసేందుకు అనుమతిస్తున్నారు. అంతర్జాతీయ సమాజం నుంచి వచ్చిన ఒత్తిడి, గల్లంతైన విదేశీ పౌరుల కుటుంబాల ఆందోళనల నేపథ్యంలో పరిమిత సంఖ్యలో నిపుణులను, సెర్చ్ అండ్ రెస్క్యూ బృందాలను నిర్దిష్ట ప్రాంతాల్లోకి అనుమతిస్తున్నట్లు నేపాల్ ప్రభుత్వం తెలిపింది. భారీ వరదల కారణంగా ప్రాణనష్టం మాత్రమే కాకుండా, మృతదేహాల గుర్తింపు, భద్రపరచడం, కుటుంబ సభ్యులకు అప్పగించడం వంటి పక్రియలు కూడా అధికారులకు పెద్ద సవాలుగా మారాయి. 600కు పైగా మరణాలు, 2,500 మందికి పైగా గల్లంతు, మార్చురీల పరిమిత సామర్థ్యం నేపాల్‌లో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలియజేస్తున్నాయి. సహాయక చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో మృతుల గుర్తింపు, కుటుంబాల పునరేకీకరణ ఇప్పుడు అధికారులకు అత్యంత కీలకమైన పనిగా మారింది.

## నేపాల్ వరదల్లో మరో విషాదం

- ఆచూకీ లేని ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్ సిఇవో
- లక్ష్మీనాథ్ గోపిశెట్టి ఆచూకీ కోసం ముమ్మర గాలింపు



న్యూఢిల్లీ,ఆగస్ట29 : నేపాల్‌లో బీభత్సం సృష్టించిన ఆకస్మిక వరదల్లో ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్ సీఈఓ లక్ష్మీనాథ్ గోపిశెట్టి ఆచూకీ గల్లంతైంది. ఆయన వ్యక్తిగత పర్యటన నిమిత్తం నేపాల్‌కు వెళ్లినట్లు ఇన్ఫోసిస్ వెల్లడించింది. ప్రస్తుతం ఆయనతో సంబంధాలు తెగిపోయాయని, ఆచూకీ కోసం సంబంధిత అధికారులతో కలిసి గాలిస్తున్నామని తెలిపింది. గోపిశెట్టి కుటుంబ సభ్యులతో సంస్థ సంప్రదింపులు జరుపుతూ, వారికి అవసరమైన సాయాన్ని అందిస్తున్నట్లు పేర్కొంది.నేపాల్-చైనా సరి హద్దు ప్రాంతంలో 26న సంభవించిన జల ప్రళయంలో పలు రహదారులు, వంతెనలు, భవనాలు కొట్టుకుపోయాయి. ముఖ్యంగా నేపాల్‌లోని రసువా జిల్లా, చైనాలోని టిబెట్ ప్రాంతాల్లో భారీ నష్టం వాటిల్లింది. సహాయక చర్యలకు ప్రతికూల వాతావరణం, దెబ్బతిన్న రవాణా, సమాచార వ్యవస్థలు సవాలుగా మారాయి. ఈ విపత్తు కారణంగా వందలాది మంది భారతీయుల ఆచూకీ గల్లంతైనట్లు భారత విదేశాంగ శాఖ తెలిపింది. సుమారు 320 మంది భారతీయులు ఇంకా అందుబాటులోకి రాలేదని వెల్లడించింది. అటు చైనాలో సుమారు 400 మంది భారతీయులు చిక్కుకున్నప్పటికీ సురక్షితంగా ఉన్నారంది. ఆయా కుటుంబ సభ్యులు వారితో కాంటాక్ట్‌లో ఉన్నారని తెలిపింది. చైనా వైపు చిక్కుకున్న వారిలో కొంతమంది ఇప్పటికే నేపాల్‌కు చేరుకున్నారు. తమిళనాడుకు చెందిన 21 మంది భారతీయులు కూడా సురక్షితంగా ఢిల్లీ చేరుకున్నారు. నేపాల్‌లో సహాయక చర్యలు కొనసాగుతుండగా, గల్లంతైన భారతీయుల ఆచూకీ కోసం భారత దౌత్య అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గోపిశెట్టి ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్‌కు నాయకత్వం వహిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలకు వ్యూహరచన, సాంకేతికత, కార్యకలాపాలు, డిజిటల్ పరివర్తనలో సలహాదారుడిగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఇన్ఫోసిస్‌లో గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్‌గా, యాక్సెంచర్‌లో మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు.

## సహాయక చర్యలపై సందిగ్ధత

- ఎట్టకేలకు విదేశీ నిపుణల రాకకు నేపాల్ అంగీకారం



ఖాఠ్మండ్,ఆగస్ట29 : జలప్రళయ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు సహకరిస్తామంటూ పలు దేశాలు ముందుకురాగా.. నేపాల్ ఆ అభ్యర్థనలను తొలుత తిరస్కరించింది. ఇప్పుడు తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. విదేశీ సహాయక బృందాలను దేశంలోకి అనుమతించేందుకు అంగీకరించింది. తమ బృందాలు సహాయక చర్యలు నిర్వహించగలవని, విదేశీ బృందాలను అనుమతించబోమని ఇటీవల నేపాల్ వెల్లడించింది. అయితే గల్లంతయిన వారిలో పలు దేశాల ప్రజలు ఉన్నారు. దాంతో సహాయక చర్యల్లో భాగం అవుతామని ఆయా దేశాల నుంచి వచ్చిన దౌత్యపరమైన ఒత్తిడి కారణంగా చివరకు నేపాల్ ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చింది. సొరంగాల్లో రక్షణ చర్యలు చేపట్టగల సిబ్బంది, డీఎన్ఏ టెస్టింగ్, ఫోరెన్సిక్ పరీక్షలు చేయగల అంతర్జాతీయ బృందాలనే అనుమతించాలని భావిస్తోంది. నిర్దిష్ట విభాగాల్లో.. పరిమిత సంఖ్యలోనే రెస్క్యూటీమ్స్‌కు అనుమతి తెలపనున్నట్లు ప్రభుత్వ అధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు. పొరుగుదేశం నేపాల్‌కు భారత్ నుంచి అత్యవసర సహాయం అందుతోంది. తాజాగా 10 టన్నుల సామగ్రితో మూడో విమానం ఆ దేశంలో ల్యాండ్ అయింది. అలాగే 11 మంది బృందం కూడా వెళ్లింది. వారిలో వైద్యులు, సొరంగాల వద్ద సహాయక చర్యలు నిర్వహించగల సిబ్బంది, ఇతరులు ఉన్నారు. ఇక నేపాల్ వరదల్లో చిక్కుకున్న 84 మంది భారతీయుల్ని కాపాడారు. వారిలో తమిళనాడు రాష్ట్రానికి చెందిన 21 మంది భారత్‌కు చేరుకున్నారు. 320 మంది ఆచూకీ ఇప్పటికీ లభించలేదని భారత ప్రభుత్వం వెల్లడించింది. ఇక ఈ విలయంలో మృతుల సంఖ్య 616కి చేరింది. 2400 మందికిపైగా గల్లంతయ్యారని నేపాల్ పోలీసులు వెల్లడించారు.

## ప్రాణాలు కాపాడి అమరుడైన పోలీస్

- చైనా బోర్డర్ పోలీస్ హువాంగ్ పెంగ్ సాహసం

న్యూఢిల్లీ,ఆగస్ట29 : నేపాల్-చైనా సరిహద్దులో బుధవారం సంభవించిన మెరుపు వరదలు పెను విధ్వంసం సృష్టించాయి. ఈ విపత్తు నుంచి పలువురిని రక్షించిన ఓ పోలీసు.. చివరికి ఆ వరదల్లోనే కొట్టుకుపోయారు. ఇందుకు సంబంధించిన వీడియో తాజాగా వెలుగులోకి వచ్చింది. వరద బీభత్స సమయంలో టిబెట్‌లోని గీరాంగ్ పోర్టు వద్ద సహాయక చర్యల్లో చైనా బోర్డర్ పోలీసు హువాంగ్ పెంగ్ పాల్గొన్నాడు. అక్కడి నుంచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు పలువురికి సహకరించాడు. ఆ తర్వాత అదే జలప్రళయంలో కొట్టుకుపోయాడు. గీరాంగ్ పోర్టు వద్ద వరద దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వరదకు ముందు అక్కడి నుంచి తాము సురక్షితంగా బయటపడడానికి బోర్డర్ కాప్ సహాయం చేశారని.. తమను కాపాడి, ఆయన ప్రాణాలు వదిలారని పలువురు వ్యక్తులు సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఆయనను ఓ హీరోలా అభివర్ణించారు. వీడియో ఆధారంగా అతడిని గీరాంగ్ పోర్టులో విధులు నిర్వహిస్తున్న చైనా ఇమిగ్రేషన్ పోలీసు అధికారి హువాంగ్‌గా గుర్తించారు. వరద ప్రవాహం తనను సమీపించినప్పటికీ.. ఇతరుల ప్రాణాలు కాపాడడానికి ఆయన చివరి నిమిషం వరకు కృషి చేశారని చైనా స్థానిక పత్రికలు వెల్లడించాయి. ఘటన జరిగి రెండు రోజులు కావస్తున్నా ఇప్పటికీ అతడి ఆచూకీ లభించలేదు.

# నేపాల్‌లో మృత్యుంజయులు

- చనిపోయారనుకున్న ఇద్దరు తనయులు రాక
- కన్నీటి పర్యంత నుంచి తేరుకున్న తల్లి ఆనందబాష్పాలు





ఖాఠ్మండ్,ఆగస్ట 30 : నేపాల్‌లో ఇటీవల సంభవించిన భారీ వరదలకు 616 మంది మృతిచెందగా, సుమారు 2,500 మంది గల్లంతయ్యారు. ఎంతో మంది నిరాశ్రయులయ్యారు. ఎన్నో కుటుంబాలు తమ వారిని కోల్పోయి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాయి. ఇదే సమయంలో ఓ తల్లి తన ఇద్దరు కుమారులు చనిపోయారని భావించి గుండెలు పగిలేలా రోదించింది. రెండు రోజుల తర్వాత వారిద్దరూ ప్రాణాలతోనే ఉన్నారని తెలుసుకుని ఊపిరి పీల్చుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వార్త ఇప్పుడు పలువురిని కంటతడి పెట్టిస్తోంది. రాసువా జిల్లాకు చెందిన మట్టి మాయా తమాంగ్ (28) అనే మహిళకు ఇద్దరు కుమారులు ఉన్నారు. వారిలో పెద్దవాడు జోయల్ ఘలే (8). బుధవారం ఉదయం వారిద్దరూ పాఠశాలకు వెళ్లగా.. కొద్దిసేపటికే భారీ శబ్దం వినిపించడంతో ఇంటి నుంచి బయటకు వచ్చిన తమాంగ్‌కు భయానక దృశ్యం కనిపించింది. వరద నీరు, బురద, రాళ్లు భారీగా ప్రవహిస్తూ ఆ ప్రాంతాన్ని ముంచెత్తాయి. ఇదే క్రమంలో పాఠశాల భవనాన్నీ వరద నీరు ధ్వంసం చేసింది. పిల్లలు వరదల్లో కొట్టుకుపోయి ఉంటారని భావించిన తమాంగ్.. వారిని వెతుక్కుంటూ పలు సహాయక శిబిరాలు తిరిగింది. అయినా వారి ఆచూకీ మాత్రం ఎక్కడా దొరకలేదు. దీంతో కుమారులిద్దరూ చనిపోయారని భావించి గుండెలు పగిలేలా రోదించింది. అయితే చిన్నారి జోయల్ ప్రాణాలతో బయటపడ్డాడు. వరద సమయంలో ఓ స్నేహితుడితో కలిసి పాఠశాల నుంచి అడవిలోకి పారిపోయాడు. వరద నీటి నుంచి తప్పించుకునేందుకు చెట్టు ఎక్కాడు. ఈ క్రమంలో అతని కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. చేతులు, ముఖానికీ గాయాలయ్యాయి. గురువారం నాడు బాలుడిని గుర్తించిన పోలీసులు.. నువాకోట్ జిల్లాలోని 15 పడకల చక్రదేవ్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖాఠ్మండూ ఆస్పత్రికి తరలించారు. అయితే, ఓ జర్నలిస్టు సహాయంతో జోయల్ ఆచూకీని తమాంగ్ గుర్తించింది. వెంటనే ఆస్పత్రికి చేరుకుని కుమారుడిని కలుసుకుంది. జోయల్‌ను చూసే వరకూ అతను బతికే ఉన్నాడన్న విషయాన్ని తమాంగ్ నమ్మలేకపోయింది. ఒక్కసారిగా కుమారుడిని చూసి కన్నీరుమున్నీరుగా విలపించింది. అప్పటికే చిన్న కుమారుడు కూడా దొరకడంతో కథ సుఖాంతమైంది. 8 ఏళ్ల బాలుడు చెట్టు ఎక్కి వరదల నుంచి తప్పించుకొని సురక్షితంగా బయటపడ్డాడు. ఎట్టకేలకు రెండు రోజుల తర్వాత తన తల్లిని తిరిగి కలుసుకోగలిగాడు. నేపాల్‌కు చెందిన జోయల్ ఘలే, అతడి సోదరుడు బుధవారం పాఠశాలకు వెళ్లారు. ధాడింగ్ జిల్లాల్లో వరదల ధాటికి పలు స్కూళ్లు కొట్టకుపోయాయి. స్థానికంగా ఉన్న ఓ చెట్టును పట్టుకొని జోయల్ ఘలే ప్రాణాలు కాపాడుకున్నాడు. ఒళ్లంతా గాయాలతో రోజంతా చెట్టుపైనే ఉండి సహాయం కోసం ఎదురు చూశాడు. అతడిని రక్షించిన సహాయక బృందాలు వైద్యం కోసం ఆస్పత్రిలో చేర్చాయి. తన ఇద్దరు కుమారుల కోసం అనేక శిబిరాల్లో వెతికినా ఎక్కడా వారి ఆచూకీ దొరక్కపోవడంతో ఆశలు వదులు కున్నానని బాలుడి తల్లి మాయా తమాంగ్ పేర్కొన్నారు. తన కుమారుడు బతికే ఉన్నట్లు అధికారుల నుంచి సమాచారం అందడంతో నమ్మలేక పోయానన్నారు. అనంతరం మరో కుమారుడిని కూడా స్థానిక అధికారులు రక్షించినట్లు తమకు సమాచారం అందిందని సంతోషం వ్యక్తం చేశారు. తమ పిల్లలను కాపాడిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెలంగాణ చెరువుల పునరుద్ధరణ అత్యావశ్యకం


- చిన్ననీటి పారుదల వ్యవస్థను బలోపేతం చేయాలి
- సిఎం రేవంత్ రెడ్డికి రైతు కమిషన్ నివేదిక



హైదరాబాద్, ఆగస్టు 30 : తెలంగాణలో చెరువుల పరిరక్షణ, చిన్న నీటిపారుదల వ్యవస్థ బలోపేతం దిశగా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ కీలక సూచనలు చేసింది. చిన్న నీటిపారుదల వ్యవస్థను ప్రత్యేకంగా పునరుద్ధరించడంతో పాటు నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే సాంకేతిక విభాగాలను ఏర్పాటు చేయాలని సూచించింది. చిన్న, పెద్ద నీటిపారుదల వనరులను సమన్వయం చేస్తూ కమాండ్ ఏరియా ఆధారిత నిర్వహణ వ్యవస్థను తీసుకురావాలని సిఫారసు చేసింది. చిన్న నీటిపారుదలపై రూపొందించిన నివేదికను కమిషన్ ప్రతినిధి బృందం శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సమర్పించింది. ఈ సందర్భంగా రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, గంగాధర్, ఎం. భవానీరెడ్డి పాల్గొన్నారు. తెలంగాణలో నీటి భద్రత, వ్యవసాయ రంగ స్థిరీకరణ, గ్రామీణ జీవనోపాధుల అభివృద్ధికి చెరువుల పునరుద్ధరణ అత్యంత అవసరమని కమిషన్ తన నివేదికలో పేర్కొంది. చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక చిన్న నీటిపారుదల చట్టాన్ని రూపొందించాలని సూచించింది. చెరువుల పూర్తి నీటి నిల్వ మట్టం సరిహద్దులను తక్షణమే గుర్తించి, ఆక్రమణలను తొలగించి శాశ్వతంగా పరిరక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. నీటిని మరింత సమర్థవంతంగా వినియోగించుకునేలా సాంకేతిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని, చిన్న చెరువులు, ఇతర చిన్న నీటి వనరులను పెద్ద నీటిపారుదల వ్యవస్థలతో అనుసంధానించే విధానాన్ని రూపొందించాలని కమిషన్ అభిప్రాయపడింది. ఈ సందర్భంగా గత రెండేళ్లలో కమిషన్ చేపట్టిన కార్యక్రమాలు, వివిధ అంశాలపై ప్రభుత్వానికి అందించిన సూచనలను కమిషన్ బృందం ముఖ్యమంత్రికి వివరించింది. కమిషన్ పనితీరుపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో వ్యవసాయ రంగంలో పంటల మార్పిడిపై మరింత దృష్టి పెట్టాలని, ఉద్యానవన పంటల సాగును పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతుల ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుపైనా కమిషన్ ప్రత్యేకంగా పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. చెరువుల పునరుద్ధరణతో పాటు వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చే అంశాలపై కూడా కమిషన్ మరింత దృష్టి సారించాలని సీఎం సూచించారు.

## నేడు నగరంలో హైదరాబాద్ రన్నర్స్ మారథాన్

### పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించిన పోలీసులు



హైదరాబాద్,ఆగస్ట30 : నగరంలో ఆగస్టు 30న ఆదివారం నిర్వహించనున్న హైదరాబాద్ రన్నర్స్ మారథాన్ నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు, మళ్లింపులు ప్రకటించారు. ఉదయం 4:30 గంటల నుంచి 9:30 గంటల వరకూ మారథాన్ జరిగే మార్గాల్లో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడనుంది. పీపుల్స్ ఎలాజా నుంచి జీఎంసీ బాలాజీ స్టేడియం, గచ్చిబౌలి వరకు నెలకెస్ రోడ్, ట్యాంక్‌బండ్, ఖైరతాబాద్, సోమాజిగూడ, పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, రోడ్ నంబర్ 45 మీదుగా మారథాన్ కొనసాగనుంది. ఈ నేపథ్యంలో నె÷-లకెస్ రోడ్ వైపు మినిస్టర్స్ రోడ్, రాణిగంజ్ నుంచి వచ్చే వాహనాలకు అనుమతి ఉండదు. పంజాగుట్ట, రాజ్‌భవన్ వైపు వెళ్లే వాహనాలను షాదాన్?రవీంద్రభారతి మార్గంలో మళ్లించనున్నారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ వైపు వెళ్లే వాహనాలు రోడ్ నంబర్ 10, 12?క్యాన్సర్ హాస్పిటల్ మీదుగా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని అధికారులు సూచించారు. లిబర్టీ, కర్బాలా, ముషీరాబాద్ నుంచి ట్యాంక్‌బండ్ వైపు వచ్చే వాహనాలకు కూడా పలు ప్రాంతాల్లో మళ్లింపులు ఉంటాయి.బేగంపేట నుంచి రాజ్‌భవన్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ వెళ్లే వాహనాలను గ్రీన్‌లాండ్స్ వద్ద మళ్లించనున్నారు. పంజాగుట్ట వర్, సాగర్ సొసైటీ, ఎన్‌టీఆర్ భవన్ వద్ద కూడా ఆంక్షలు ఉంటాయని తెలిపారు. సైబరాబాద్ కేబుల్ బ్రిడ్జి నుంచి జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45 వైపు వాహనాలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు.

## ఘనంగా మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు

- గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఘనంగా కార్యక్రమాలు..
- పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి



హైదరాబాద్,ఆగస్ట3029:జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత హాకీ దిగ్గజం, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలను హైదరాబాద్‌లోని గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, సోనిబాలదేవి, హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్, క్రీడా శాఖ అధికారులు, హాకీ క్రీడాకారులు పాల్గొన్నారు. మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహానికి మంత్రి వాకిటి శ్రీహరి, చైర్మన్ శివసేన రెడ్డి, సోనిబాలదేవి, హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్, అధికారులు, క్రీడాకారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం తెలంగాణ హాకీ లీగల్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. భారతీయ క్రీడాస్ఫూర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ అని కొనియాడారు. ధ్యాన్‌చంద్ తన అద్భుతమైన ఆటతీరు, క్రమశిక్షణ, ఏకాగ్రతతో భారత హాకీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. ఆయన జీవితం ప్రతి క్రీడాకారుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆటలపై మక్కువ, ఏకాగ్రత, క్రమశిక్షణ ఉంటే విజయాన్ని సాధించవచ్చని మంత్రి అన్నారు. ప్రస్తుత తరం యువత సోషల్ మీడియా రీల్స్‌పై కాకుండా తమ భవిష్యత్తు కోసం క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. రీల్స్ కోసం కాకుండా.. రియల్ లైఫ్ కోసం ఆటలు ఆడండని మంత్రి యువ క్రీడాకారులకు పిలుపునిచ్చారు. మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో తెలంగాణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో? తెలంగాణను క్రీడారంగంలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. క్రీడాకారులకు మెరుగైన మౌలిక వసతులు, శిక్షణ, ప్రోత్సాహం అందిస్తూ తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

# ములుగులో విషాదం.. నీటికుంటలో పడి అన్నాదమ్ముల మృతి..!



హైదరాబాద్, ఆగస్టు 30 మున్సిపాలిటీ పరిధి గణేష్‌లాల్ పల్లిలో విషా దం చోటుచేసుకుంది. గ్రామ సమీపంలోని మొం డి కుంటలో పడి ఒకే కుటుంబానికి చెందిన మాలోతు వినయ్ (15), రాజేష్ (12) మృతి చెం దారు. అన్నదమ్ములైన ఇద్దరూ.. ఒకేరోజు మర ణించడంతో తల్లి దండ్రులు దేవుడా.. ఎంత ఘోరం జరిగిపోయింది అని గుండెలవిసేలా రోదిస్తున్నారు. మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన మాలోతు యాకూబ్ -- సునీత దంపతులకు వినయ్, రాజేశ్ ఇద్దరు కుమారులు. రాఖీ పౌర్ణమికోసం వీరు శనివారం తల్లితో కలిసి ములుగు మున్సిపాలిటీ పరిధిలోని అమ్మమ్మ ఊరు గణేష్‌లాల్ పల్లికి వచ్చారు. ఆదివారం సాయంత్రం ఇద్దరూ మొండి కుంట సమీపంలో బహిర్భూమికి వెళ్లారు. ప్రమాదవశాత్తు తమ్ముడు రాజేష్ కుంటలో పడి మునిగిపోతుండగా అన్న వినయ్ అతడిని కాపాడేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో వినయ్ కూడా నీళ్లలో పడిపోయాడు. కుంటలో మునిగి ఇద్దరు అన్నాదమ్ములు మృతి చెందారు. ఇద్దరి మృతదేహాలను ములుగు జనరల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# చెరుకుకు ప్రత్యామ్నాయం చక్కెర దుంప

- బసంత్‌పూర్ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో షుగర్ బీట్ అభివృద్ధి
- ఈ పంట అందుబాటులోకి వస్తే అన్నదాతలకు ఎంతో మేలు
- కొత్త రకం గోధుమ, చెరుకు వంగడాల అభివృద్ధి



హైదరాబాద్, ఆగస్టు 30: ప్రస్తుత పరిస్థితుల్లో చక్కెర ధర భారీగా పెరుగడంతో పేద, మధ్యతరగతి ప్రజలు దానిని కొనలేని స్థితి నెలకొన్నది. ఈ నేపథ్యంలో చెరుకుకు ప్రత్యామ్నాయంగా శాస్త్రవేత్తలు, నిపుణులు చక్కెర దుంప(షుగర్ బీట్) పంటను ప్రయోగాత్మకంగా పండిస్తున్నారు. దేశంలోని పంజాబ్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో ఈ పంటను పండించేందుకు అక్కడి రైతులను ప్రోత్సహిస్తున్నారు. చెరుకు పంట చేతికి రావాలంటే కనీసం ఏడాది పడుతుంది. పైగా నీళ్లు ఎక్కువగా అవసరం. తెగుళ్ల బెడద, క్రిమిసంహారాల ఖర్చు కూడా ఎక్కువే. చెరుకు సాగులో ఉన్న ఈ ఇబ్బందులను చక్కెర దుంప తీర్చనున్నది. ఈ పంట నాలుగు నెలల్లోనే చేతికొస్తుంది. ఎలాంటి నేలలోనైనా పండుతుంది. రాబడి ఎక్కువ, పెట్టుబడి తక్కువ. కాబట్టి రైతులను ఈ పంటవైపు మొగ్గు చూపేందుకు హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్‌సార్ వ్యవసాయ విశ్వవిద్యాయం శాస్త్రవేత్తలు, నిపుణులు పరిశోధనలు చేపట్టారు. ఆయా రాష్ట్రాల మాదిరిగానే ఈ పంటను ప్రయోగాత్మకంగా సాగు చేసేందుకు అనువుగా ఉండే ప్రాంతాలను గుర్తించారు. సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలం బసంత్‌పూర్ వ్యవసాయ పరిశోధనా కేంద్రంతోపాటు ఏపీలోని అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో ఈ పంటను ప్రయోగాత్మకంగా పండిస్తున్నారు. చక్కెర దుంప చూడటానికి పాలకూర లాంటి ఆకులతో, ముల్లంగిని తలపించే ఆకృతితో ఉంటుంది. చెరుకు లాగానే దీనిలో కూడా సుక్రోజ్ శాతం ఎక్కువగా ఉంటుంది. అందుకే ఆ గుజ్జుని పాకం పట్టి చక్కెర తయారుచేయవచ్చని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. చెరుకు పంట చేతికి రావాలంటే కనీసం ఏడాది పడుతుంది. తెగుళ్లు, క్రిమికీటకాల బెడద ఎక్కువ. ఎక్కువ నీళ్లు పెట్టాల్సి ఉంటుంది. ప్రకృతి వైపరీత్యాలతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఖర్చు ఎక్కువతోపాటు అనేక సమస్యలూ ఉంటాయి. ఈ పంట సమశీతోష్ణ వాతావరణంలో బాగా పండుతుంది. అయినప్పటికీ ఉష్ణమండల ప్రాంతాలకు సరిపోయే రకాలపై శాస్త్రేవేత్తలు పరిశోధనలు చేస్తున్నారు. సాధారణంగా ఈ పంటకాలం సుమారు 120 రోజుల నుంచి 150 రోజులు ఉంటుంది. భూమిని లోతుగా దున్ని మెత్తగా చేసుకోవాలి. ఎకరానికి సుమారుగా 1 నుంచి 1.50 కిలోల విత్తనాలు అవసరమవుతాయి. విత్తిన 3వ రోజున తొలి తడి ఇవ్వాలి. మొక్కల పెరుగుదల దశలో 10-15 రోజులకు ఒకసారి నీరు అందించాలి. పంట కోతకు 2-3 వారాల ముందే నీటితడులు ఆపేయాలి. సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే హెక్టార్‌కు 35 నుంచి 50 టన్నుల వరకు దిగుబడి వస్తుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. చెరుకు మాదిరిగానే ఈ దుంపల నుంచి మొలాసిస్, దాని నుంచి ఇథనాల్ తయారుచేస్తారు. వాటి వ్యర్థాలను బిల్డింగ్ మెటీరియల్‌గా వాడుకోవచ్చు. రోడ్ల నిర్మాణంలోనూ ఉపయోగిస్తున్నారు. ఇక దుంప నుంచి వచ్చిన పిప్పిని ప్రాసెస్ చేసి చెరుకుగా వాడుకుంటున్నారు. ప్రొటీన్ ఎక్కువగా ఉండే దుంప ఆకులకు పశుగ్రాసంగా మార్కెట్‌లో మంచి గిరాకీ ఉన్నది. ఫార్మా, కాస్మోటిక్స్ రంగాల్లో దుంప చక్కెర వినియోగం పెరిగింది. ప్రపంచ దేశాలు కూడా చెరుకు స్థానంలో చక్కెర దుంప సాగువైపు మొగ్గుచూపుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని ఆయా వ్యవసాయ పరిశోధనా కేంద్రాల్లో ఈ పంటను ప్రయోగాత్మకంగా సాగుచేసి పరిశోధనలు చేస్తున్నారు.

### పరిశోధలనకు కేరాఫ్ బసంత్‌పూర్ కేంద్రం..

సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలం బసంత్‌పూర్ వ్యవసాయ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ విజయ్‌కుమార్ పర్యవేక్షణలో చెరుకు, గోధుమ, షుగర్‌బీట్ పంటలపై పరిశోధనలు చేస్తున్నారు. చెరుకు పంటలో దాదాపు 170 రకాల పరిశోధనలు చేశారు. ఈ ప్రాంతం పరిస్థితులకు అనుగుణంగా నూతన వంగడాలు ఎంపికచేసి, వాటిపై పరిశోధనలు చేసి రైతులకు అందజేశారు. వాటిలో 8005, 93ఎ297, 8కొూ30, 86032, 9520, 87025 రకాలు ఉన్నాయి. చెరుకు ప్రత్యామ్నాయంగా షుగర్ బీట్‌ను పండిస్తున్నారు. ప్రస్తుతం రైతులు పండిస్తున్న చెరుకు కర్ర రూపంలో ఎత్తుగా ఎదుగుతుంది. కానీ, షుగర్‌బీట్ మాత్రం భూమిలోపల దుంప రూపంలో పండుతుంది. విజయ్‌కుమార్ పర్యవేక్షణలో 8 రకాలపై పరిశోధనలు చేస్తున్నారు. చెరుకు కాకుండా గోధుమ పంటలో 45 రకాలపై పరిశోధనలు చేశారు. వాటిలో ప్రధానంగా డీడబ్ల్యూఆర్162, పీడీడబ్ల్యూ 533, ఆదిత్య, ఎంఏసీఎస్ రకాలు ఉన్నాయి.

# కాంగ్రెస్ విఫల పాలనపై బీఆర్ఎస్ నిరసనలను విజయవంతం చేయాలి..

### మాజీ మంత్రి పువ్వాడ పిలుపు



హైదరాబాద్, ఆగస్టు 30 : బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల తరఫున ప్రశ్నిస్తూ ఉద్యమిస్తుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పువ్వాడ వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో, పరిపాలనలో పూర్తిగా విఫలమైందని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడంతోపాటు ప్రజలను చైతన్యపరిచేందుకు బీఆర్ఎస్ పార్టీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని అన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు.

# దీక్ష భగ్నంతో గన్నేరువరంలో ఉద్రిక్తత



- రోడ్డు నిర్మించాలని యువకుల నిరాహార దీక్ష
- అనుమతి నిరాకరించి అరెస్టు చేసిన పోలీసులు
- తోపులాటలో పలువురు యువకులకు గాయాలు
- దీక్షలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడి సస్పెన్షన్
- పోలీసుల తీరును ఖండించిన మాజీ ఎమ్మెల్యే రసమయి

గన్నేరువరం, ఆగస్టు 30: బీఆర్ఎస్ సర్కార్ మంజూరు చేసిన డబుల్ రోడ్డును నిర్మించాలని డిమాండ్ చేస్తూ గన్నేరువరంలో యువకులు చేపట్టిన దీక్షను పోలీసులు భగ్నం చేయడం ఉద్రిక్తతకు దారితీసింది. కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గుండ్లపల్లి నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పొత్తూరు వరకు బీఆర్ఎస్ సర్కార్ డబుల్ రోడ్డు మంజూరు చేసింది. ఈ రోడ్డు పనులు చేపట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రతిపక్షాలు, స్థానిక యువకులు అనేకసార్లు ఆందోళనలు చేపట్టారు. ఆదివారం పెద్ద సంఖ్యలో గన్నేరువరం చేరుకుని దీక్షకు పూనుకున్నారు. పోలీసులు వచ్చి అనుమతి లేదంటూ దీక్షలో కూర్చున్న యువకులను అడ్డుకున్నారు. బలవంతంగా అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించగా తీవ్ర తోపులాట జరుగడంతో పలువురికి గాయాల య్యాయి. అరెస్టు చేసిన వారిని చిగురుమామిడి ఠాణాకు తరలించారు. యువజన సంఘాల అధ్యక్షుడు కాలువ నాగరాజు, మాజీ జడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంప వెంకన్న మాట్లాడుతూ.. రోడ్డు వేయడం చేతగాని ఎమ్మెల్యే కవ్వంపల్లి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

### ఎమ్మెల్యే అసమర్థత వల్లనే: రసమయి

యువకుల దీక్షను భగ్నం చేయడం, వారిని అరెస్టు చేయడాన్ని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తీవ్రంగా ఖండించారు. తమ ప్రభుత్వ హయాంలోనే ఈ రోడ్డుకు రూ.72 కోట్లు మంజూరు చేయించానని, 3 కిలో మీటర్ల వరకు రోడ్డు నిర్మాణం కూడా అయ్యిందని చెప్పారు. కాంట్రాక్టర్‌కు పెండింగ్ బిల్లులు చెల్లిస్తే రోడ్డు పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాడని, కానీ ఈ బిల్లులు ఇప్పించేందుకు ఎమ్మెల్యే కవ్వంపల్లికి చేతకావడం లేదని విమర్శించారు.

### దీక్షలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడి సస్పెన్షన్

గన్నేరువరంలో యువజన సంఘాల నిరాహార దీక్షలో పాల్గొన్నందుకు యువజన కాంగ్రెస్ నాయకుడు అల్లూరి శ్రీనాథ్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. యువజన సంఘాల ఆధ్వర్యంలో దీక్షకు కూర్చుంటే పార్టీ నుంచి ఎలా సస్పెండ్ చేస్తారని ప్రశ్నించారు.

# డిప్యూటీ సీఎం భట్టికి నిరసన సెగ



- ఆందోళనకారులను కలువకుండానే వెళ్లిపోయిన భట్టి

హైదరాబాద్, ఆగస్టు 30: ఖమ్మం జిల్లా చింతకానిలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు నిరసన సెగ తగిలింది. మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు డిప్యూటీ సీఎం వస్తున్నారని తెలుసుకున్న మహిళలు పెద్దఎత్తున రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో 'దళితులకు మూడెకరాల భూమి' పథకం కింద రాజకీయాలకతీతంగా చింతకాని గ్రామంలోని దళితకాలనీకి చెందిన 20 మంది లబ్ధిదారులను గుర్తించి తొమ్మిది మందికి భూపంపిణీ చేశారు. ఆ సమయంలో భూములు అమ్మేందుకు రైతులు ముందుకురాకపోవడంతో ఇంకా 11 మందికి భూపంపిణీ నిలిచిపోయింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా మిగిలిన 11 మందికి మూడెకరాల చొప్పున భూమిని కేటాయించాలని దళిత మహిళలు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గతంలో 9మంది లబ్ధిదారులకు కేటాయించిన ఆ భూమినైనా 20 మందికి సమానంగా పంచాలని రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు వారిని చెదరగొట్టడంతో కాన్వాయ్ ముందుకు కదిలింది. ఈ ఘటనతో చింతకానిలో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. భట్టి ఆందోళనకారులను కలువకుండానే వెళ్లిపోయారు.

# రైతు భరోసా గోవిందా..

### వెయ్యి రోజులైనా మారని కాంగ్రెస్ సర్కార్ పాలన తీరు

### ముక్రా(కే)లో గుంజీలు తీసి రైతుల వినూత్న నిరసన




హైదరాబాద్, ఆగస్టు 30 :కాంగ్రెస్ ప్రభు త్వం 1000 రోజులుగా రైతులను మోసం చేస్తున్నదని ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా(కే) రైతులు ఆరోపించారు. 'రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు గోవిందా..' అంటూ రైతులు ఆదివారం నిరసన తెలిపారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీల ప్లకార్డులు పట్టుకొని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి మోసపోయామని పొలాల్లో ఒంటి కాళ్లపై నిలబడి గుంజీలు తీసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 1000 రోజులవుతున్నా.. 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయలేదని ఆరోపించారు. ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మీనాక్షి, రైతులు పాల్గొన్నారు.

# నత్తనడకన సర్ నోటీసులు జారీ

### కేంద్ర ఎన్నికల సంఘం తీవ్ర అసంతృప్తి

### హైదరాబాద్ జిల్లాలోనే 12.53 లక్షల మంది..

### లక్షన్నర దాటని నోటీసుల పంపిణీ ప్రక్రియ

హైదరాబాద్, ఆగస్టు 30 : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఓటర్ల సవరణ ప్రక్రియ తీవ్ర జాప్యంతో కొట్టుమిట్టాడుతోంది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలో భాగంగా హైదరాబాద్ జిల్లాతో పాటు కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో అనామలీస్, నాన్-మ్యాపింగ్ ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ క్షేత్రస్థాయిలో ఆశించిన రీతిలో సాగడం లేదు. దేశవ్యాప్తంగా 'సర్ ' అమలు జరుగుతున్న ఇతర రాష్ట్రాలతో పోలిస్తే, తెలంగాణ కోర్ అర్బన్ ప్రాంతంలోనే ఈ వేగం అత్యంత నెమ్మదిగా ఉందంటూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఇప్పటికే తీవ్ర అసంపూర్తిని వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఈ నెల 17న ఓటరు ముసాయిదా జాబితా విడుదల చేసి, నాన్-మ్యాపింగ్, అనామలీస్ వివరాలను వెల్లడించిన సంగతి తెలిసిందే. ఐతే ఆదివారం నాటికి నోటీసుల పంపిణీ పూర్తి చేసి, శనివారం (ఈ నెల 29 నుంచి) హియరింగ్‌లు ప్రారంభించి, వచ్చే నెల (సెప్టెంబరు) 16వ తేదీ నాటికి మొత్తం ప్రక్రియ ముగించాలని ఎన్నికల విభాగం లక్ష్యంగా పెట్టుకుంది. అక్టోబర్ 19న తుది ఓటరు జాబితాను ప్రచురించాల్సి ఉంది. అయితే, ఇప్పటివరకు కనీసం 10 శాతం మందికి కూడా నోటీసులు అందలేదు. ముషీరాబాద్, మలక్ పేట, అంబర్ పేట, సనత్ నగర్, బహదూర్ పురా, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇప్పటివరకు ఒక ఓటరుకు కూడా నోటీసు జారీ కాకపోవడం యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనం. కాగా క్యూర్ సిటీ పరిధిలో (హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మలాజిగిరి) 38.93 లక్షలు ఉండగా, హైదరాబాద్ జిల్లాలో మాత్రమే 12,53,000 పైచిలుకు ఉన్నారు. ఇప్పటి వరకు కేవలం 1,00,000 నుండి 1,50,000 మాత్రమే నోటీసులు జారీ చేశారు.

నోటీసుల జారీ నత్తనడకన సాగుతుండటంతో నేటి నుంచి ప్రారంభమయ్యే హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఒకో సరిల్ కు అదనంగా 10 మంది అడిషనల్ అసిస్టెంట్ ఎలక్టోరల్ ఆఫీసర్ల (ఏఏఈఓ)ను నియమించారు. హియరింగ్‌లకు సంబంధించి మిగిలిన 19 రోజుల వ్యవధిలో 4 రోజులు సాధారణ సెలవులు పోనూ కేవలం 15 పనిదినాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అంటే, రోజుకు సగటున లక్ష మందికి పైగా నోటీసులు జారీ చేస్తూ, అదే సమయంలో హియరింగ్ పూర్తి చేయడం సాధ్యమేనా అన్న సందిగ్ధత వ్యక్తమవుతోంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే, నోటీసుల జారీతో పాటు హియరింగ్‌ల నిర్వహణ గడువును పెంచక తప్పని పరిస్థితి ఏర్పడుతుందని అధికారులు అంతర్గత చర్చల్లో అభిప్రాయపడుతున్నారు.

# దోషులను కాపాడటమే బీజేపీ సంస్కృతి

### రాంచందర్‌రావు వ్యాఖ్యలు హాస్యాస్పదం

### బండి సంజయ్ కొడుకు కేసు ఏమైంది?

### అతివలకు అండగా ఉండేది బీఆర్ఎస్సే

### బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్పీ



హైదరాబాద్, ఆగస్టు 30 :దోషులను కాపాడటమే బీజేపీ సంస్కృతి అని బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మండిపడ్డారు. ఆదివారం ఎక్స్ వేదికగా ఆయన బీజేపీపై పలు విమర్శలు చేశారు. బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసులో ఒక విధంగా, ఎంఐఎం బహిష్కృత ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్ వ్యవహారంలో మరో విధంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు స్పందించిన తీరుపై విరుచుకుపడ్డారు. ఆయన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని, బీఆర్ఎస్‌ను బదనాం చేయడం అజ్ఞానానికి నిదర్శనమని కొట్టిపారేశారు. మీర్జా రహ్మత్ బేగ్ వ్యవహారంపై బీఆర్ఎస్ ఎందుకు స్పందించడం లేదనడం రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో మాట్లాడిన మాటల్లా లేవని ఎద్దేవాచేశారు. ఆది నుంచి అతివలకు అండగా నిలుస్తున్న పార్టీ బీఆర్ఎస్సేనని స్పష్టంచేశారు. ఎంఐఎం ఎమ్మెల్సీతో రాజీనామా చేయించినట్టు రాంచందర్‌రావుకు చిత్తశుద్ధి ఉంటే బండి సంజయ్‌తో రాజీనామా చేయించాల్సిందని పేర్కొన్నారు. బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ బాలికపై అసభ్యంగా ప్రవర్తించారనే ఆరోపణలు వచ్చినప్పుడు రామచందర్ రావు మౌనంగా ఎందుకున్నారని ప్రవీణ్‌కుమార్ నిలదీశారు. ఆ బాలికకు మద్దతుగా ఒక బీజేపీ మహిళా నాయకురాలు కూడా నిలబడలేదని ధ్వజమెత్తారు. బాలిక కుటుంబాన్ని బెదిరింపులకు గురిచేసిన బండిపై చర్యలెందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ మిలాఖత్ అయి కేసును నీరుగార్చే ప్రయత్నం చేసినా బీఆర్ఎస్ పార్టీ బాధితులకు అండగా నిలిచిందని గుర్తుచేశారు. గుజరాత్‌లో బిలిస్ బానో కేసు, ఉన్నావ్‌లో బాలికపై జరిగిన లైంగిక దాడి అంశాలను ప్రస్తావించారు. నేరస్తులకు పూలదండలు వేసి సన్మానించడం ఆ పార్టీ కే చెల్లిందని గుర్తుచేశారు. మీర్జా రహ్మత్ బేగ్ అంశంలో బాధితురాలికి న్యాయం చేసేలా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ప్రయత్నించాలని ఆర్ఎస్పీ డిమాండ్ చేశారు. ఇప్పటివరకు పోలీస్ స్టేషన్‌లో ఎలాంటి కేసు నమోదు కాలేదని, ఒవైసీ తన వద్ద ఉన్న ఆధారాలను పోలీసులకు అప్పగించాలని కోరారు. అవి ఫేక్, మార్ఫింగ్ వీడియోలు అంటూ రహ్మత్ బేగ్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారని, దీనిపై సమగ్ర విచారణ జరుగాలని పేర్కొన్నారు.

# పాలకులను ప్రశ్నిస్తే.. సోషల్ మీడియాపై ఆంక్షలా!


### సర్కార్‌పై కంటెంట్ క్రియేటర్ల ఆగ్రహం




హైదరాబాద్, ఆగస్టు 30 :ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలు, ప్రజా సమస్యలపై ప్రశ్నలు సంధిస్తే ఆంక్షలు విధిస్తున్నారని పలువురు సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్లు ఆవేదన వ్యక్తంచేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శిల్పారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సోషల్ మీడియా అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడానికి, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడానికి కీలక వేదికగా మారిందని అన్నారు. ఏపీ సర్కార్, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, విమర్శించే కంటెంట్లు పెడితే తొలగిస్తూ ఆంక్షలు విధిస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. గత రెండేండ్లలో రెండు లక్షల సోషల్ మీడియా వీడియోలు తొలగించారని ఆరోపించారు. ఇంత పెద్దసంఖ్యలో వీడియోలు తొలగించడం భావప్రకటన స్వేచ్ఛ, ప్రశ్నించే హక్కుతోపాటు ప్రభుత్వాలను జవాబుదారీగా నిలబెట్టే ప్రజాస్వామ్య ప్రక్రియపై ప్రభావం చూపే అవకాశం ఉన్నదని తెలిపారు. రెండేండ్లలో ఎన్ని వీడియోలు, పోస్టులు తొలగించారు, వాటి తొలగింపునకు ఉపయోగించిన చట్టపరమైన నిబంధనలు ఏమిటో వెల్లడించాలని డిమాండ్ చేశారు.

CINEMA

# నాగార్జున వందో సినిమా




## కింగ్ 100 గ్లింప్స్ విడుదల

అక్కినేని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నాగార్జున కెరీర్‌లోని ప్రతిష్ఠాత్మక 100వ సినిమా సందడి మొదలైంది. 'కింగ్ 100'గా ప్రచారంలో ఉన్న ఈ ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన టైటిల్‌ని గ్లింప్స్ ద్వారా రివీల్ చేశారు. సినిమా టైటిల్‌ని 'కింగ్ 100' అని పెట్టడం గమనార్హం. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై అక్కినేని ఫ్యామిలీ నిర్మాణంలో తమిళ దర్శకుడు రా కార్తీక్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. నేడు నాగార్జున పుట్టిన రోజు సందర్భంగా సినిమా ఫస్ట్ గ్లింప్స్ ని రిలీజ్ చేసారు. మనుషుల్లో రెండు రకాలు.. ఒకటి డబ్బున్న వాళ్లు, మరొకటి డబ్బు లేని వాళ్లు అనే పవర్ ఫుల్ డైలాగ్‌తో నాగార్జునని పరిచయం చేశారు. గ్లింప్స్ చూస్తుంటే డబ్బు లేని ఓ పేదవాడు కసిగా ఎదిగి, మోసాలు చేస్తూ బాగా సంపాదించి కింగ్ స్థాయికి ఎలా ఎదిగాడు అనేది చిత్రంలో చాలా ఇంట్రెస్టింగ్‌గా చూపించనున్నట్టు అర్థమవుతుంది. మరోవైపు చిత్రంలో ఫాదర్ ఎమోషన్ కూడా ఉండబోతుంది అని, నాగార్జున ఇందులో ఫ్లాష్ బ్యాక్ లో యంగ్ వర్షన్ లో కూడా కనిపించబోతున్నట్టు అర్థమవుతుంది. చిన్న గ్లింప్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తిని రేపుతోంది. కేవలం కొద్ది సెకన్ల వీడియోతోనే చిత్రంపై భారీ హైప్‌ను క్రియేట్ చేయడంలో మేకర్స్ సక్సెస్ అయ్యారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో మరో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్న అంశం టబు ఎంట్రీ. గతంలో నాగార్జున, టబు కలిసి నటించిన 'నిన్నే పెళ్లాడుతా', 'ఆవిడా మా ఆవిడే' వంటి సినిమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చాలా ఏళ్ల తర్వాత ఈ హిట్ జోడీ మళ్లీ ఒకే సినిమాలో కనిపించబోతుండటంతో అభిమానుల్లో ప్రత్యేకమైన ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో టబు పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, కథను మలుపు తిప్పే పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో ఆమె కనిపించనున్నారని సమాచారం. దీంతో నాగ్-టబు కాంబినేషన్‌పై అంచనాలు భారీగా పెరిగాయి. 'నితమ్ ఒరు వానమ్' చిత్రంతో దర్శకుడిగా తనదైన గుర్తింపు తెచ్చుకున్న రా కార్తీక్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భావోద్వేగాలకు, కమర్షియల్ ఎలిమెంట్స్‌కు సమాన ప్రాధాన్యం ఇస్తూ నాగార్జున 100వ సినిమాను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. గ్లింప్స్‌ను బట్టి చూస్తే, దర్శకుడు ఈసారి ఫీల్‌గుడ్ కథకు భిన్నంగా మిస్టరీ, యాక్షన్ అంశాలతో కూడిన కథను ఎంచుకున్నట్లు అంచనా వేస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌కు రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీని డిసెంబర్ 24న విడుదల చేయనున్నట్టు గ్లింప్స్ తో తెలియజేశారు.




# మహేంద్రగిరి వారాహి ట్రైలర్ విడుదల




టాలీవుడ్ నటుడు సుమంత్ హీరోగా, సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న డివోషనల్ మిస్టరీ థ్రిల్లర్ 'మహేంద్రగిరి వారాహి' ఈ సినిమాకు సంబంధించిన థియేట్రికల్ ట్రైలర్‌ను శుక్రవారం చిత్రబృందం విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఇక రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్, బ్రిడ్జ్ ఫిలిమ్స్ బ్యానర్లపై లక్ష్మణ్, కలిపు మధు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్ర ట్రైలర్‌ను ప్రముఖ డైరెక్టర్ వెంకీ అట్లూరి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. పరమశివుడి ఆజ్ఞతో మహేంద్రగిరిలో కొలువుదీరిన గ్రామదేవత 'వారాహి మాత' నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. మహేంద్రగిరి రాజకుటుంబానికి చెందిన వారు గత 150 ఏళు ్లగా అనుమానాస్పద స్థితిలో వరుసగా మరణిస్తుండటం, ఇదంతా అమ్మవారి శాపం వల్లే జరుగుతోందనే నమ్మకం చుట్టూ ఈ ట్రైలర్ ఆద్యంతం ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఆ రహస్యాన్ని ఛేదించేందుకు హీరో సాహసించే తీరు సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో వారాహి మాతగా నటి ఐశ్వర్య రాజేష్ అలరించనుండగా, 'స్టార్ బాయ్' సిద్ధు జొన్నలగడ్డ ఒక కీలక పాత్రలో ట్రైలర్‌లో సర్ ప్రైజ్ ఎంట్రీ ఇచ్చి అంచనాలను అమాంతం పెంచేశారు. వీరితో పాటు మీనాక్షి గోస్వామి, మాళవిక నాయర్, బ్రహ్మానందం, వెన్నెల కిశోర్, రాజీవ్ కనకాల తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్న ఈ సోషియో-ఫాంటసీ థ్రిల్లర్‌ను ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 11, 2026న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. వారాహికి ఎదురెళ్లి ఈ శాపాన్ని తప్పిస్తాను' అంటున్నారు సుమంత్. మహేంద్రగిరి రాజ వంశస్థులకు వారాహి అమ్మవారి శాపం ఎలా తగిలింది? అందుకు కారణం ఏంటి? మరి అన్నట్లుగానే ఆ శాపం ఏంటో కథానాయకుడు కనుగొన్నాడా? శాప విమోచనకు ఏం చేశాడు? అన్నది తెలియాలంటే 'మహేంద్రగిరి వారాహి' చూడాల్సిందే. సుమంత్ హీరోగా దర్శకుడు సంతోశ్ జాగర్లపూడి తెరకెక్కించిన సోషియో ఫాంటసీ చిత్రమిది. ఐశ్వర్య రాజేశ్, మాళవికా నాయర్, తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీ సెప్టెంబరు 11న విడుదల కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం ట్రైలర్ విడుదలైంది. ఆద్యంతం థ్రిల్ పంచేలా మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది.



# ప్యారడైజ్ నుంచి యెష నాగుల కట్టమీద పాట విడుదల





నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అంటిసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ 'ది ప్యారడైజ్' నుంచి మేకర్స్ క్రేజీ అప్‌డేట్‌ను అందించారు. ఈ చిత్రం నుంచి రెండో సింగిల్‌గా మోస్ట్ పాపులర్ ఫోక్ సాంగ్ అయిన 'యెష నాగుల కట్ట మీద' పాటను డిజిటల్ వేదికగా విడుదల చేశారు. తెలంగాణ నేటివిటీని ప్రతిబింబించేలా సాగే ఈ జానపద గీతాన్ని సినిమాలో మరింత మాస్ వైబ్‌తో రీమిక్స్ వెర్షన్‌గా తెరకెక్కించారు. ఇప్పటికే సోషల్ మీడియాలోనూ, ప్రజల నోళ్లలోనూ నానుతున్న ఈ పాటకు అనిరుధ్ రవిచందర్ అందించిన రాకింగ్ మాస్ బీట్స్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. 'దసరా' బ్లాక్‌బస్టర్ తర్వాత నానితో పాటు తెరపై ఈ పాటకు రాబోయే మాస్ స్టెప్స్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చుతున్నాయి. ఈ క్యాచీ సాంగ్‌కు కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని అందించగా, జంగి రెడ్డి మరియు సింగర్ ప్రభ తమ శక్తివంతమైన గాత్రంతో ప్రాణం పోశారు. ఎస్.ఎల్.వి. సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 24, 2026న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఇరుముడి నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమ్‌కు రెడీ






మాస్ మహారాజా రవితేజ హీరోగా, ప్రతిభావంతుడైన దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన హార్ట్ టచింగ్ బ్లాక్‌బస్టర్ చిత్రం 'ఇరుముడి' . ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అత్యున్నత ప్రమాణాలతో నిర్మించిన ఈ చిత్రం ఆగస్ట్ 21న ప్రేక్షకుల ముందుకు వచ్చి అనూహ్య విజయాన్ని సొంతం చేసుకుంది. మొదటి రోజు నుంచే అద్భుతమైన పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి కలెక్షన్లతో దూసుకుపోతోంది. రవితేజ కెరీర్‌లోనే ప్రత్యేకమైన చిత్రంగా నిలిచిన 'ఇరుముడి', భావోద్వేగాలతో కూడిన కంటెంట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తూ ఘన విజయంతో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. పాన్-ఇండియా స్థాయిలో విడుదలైన యశ్ 'టాక్సిక్' వంటి భారీ బ్జడెట్ చిత్రం బరిలోకి దిగినప్పటికీ, 'ఇరుముడి' క్రేజ్ ఏమాత్రం తగ్గకపోవడం విశేషం. ఆ పోటీని సైతం తట్టుకుని రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్‌లోనూ హౌస్‌ఫుల్ బోర్డులతో స్టాం÷-రగ్ కలెక్షన్లను రాబడుతోంది. రవితేజ మార్క్ ఎనర్జీతో పాటు త్రినాథ్ పాత్రలో ఆయన పండించిన ఎమోషన్స్, శివ నిర్వాణ టేకింగ్, జీవీ ప్రకాశ్ సంగీతం సినిమా విజయానికి ప్రధాన బలంగా నిలిచాయి. థియేటర్లలో ఇంకా కలెక్షన్ల సునామీ కొనసాగుతున్న తరుణంలోనే, ఈ చిత్ర డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులకు సంబంధించిన ఆసక్తికరమైన సమాచారం బయటకు వచ్చింది. ÷ాజా సమాచారం ప్రకారం, ప్రముఖ దిగ్గజ ఓటీటీ ఎ÷-లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్' ఈ చిత్ర డిజిటల్ రైట్స్‌ను భారీ ఫ్యాన్సీ ధరకు దక్కించుకుంది. థియేట్రికల్ రన్ ముగిసే సమయానికి, అంటే సెప్టెంబర్ 18 నుంచి 'ఇరుముడి' చిత్రాన్ని నెట్‌ఫ్లిక్స్‌లో అధికారికంగా స్ట్రీమింగ్ చేయనున్నట్లు తెలుస్తోంది. సినిమా విడుదలైన నాలుగు వారాల విండో తర్వాత తెలుగుతో పాటు ఇతర ప్రధాన భాషల్లో కూడా ఇది అందుబాటులోకి రానుంది.

# బేబీమూన్ ట్రిప్‌ను ఎంజాయ్ చేస్తోన్న సామ్



ప్రస్తుతం సమంత తల్లికాబోతున్న ఆనందంలో ఉన్నారు. ఒకవైపు బేబీమూన్ ట్రిప్‌ను ఎంజాయ్ చేస్తోన్న సామ్.. మరోవైపు వ్యాయామం చేస్తూ అభిమానులతో ఫొటోలు పంచుకుంటున్నారు. తాజాగా ఇన్‌స్టా వేదికగా ఫ్యాన్స్‌తో ముచ్చటించారు. కొందరు తల్లులు ఆమెకు సలహాలు ఇవ్వగా.. మరికొందరు ఆమెతో వారి అనుభవాలు పంచుకున్నారు. బేబీ కోసం కావాల్సిన వస్తువులన్నీ కొన్నాను. వాటిని చూస్తుంటే కాస్త కంగారుగా ఉంది. అందుకే ప్రస్తుతానికి వాటిని ప్యాక్ చేసి ఆ బ్యాగ్‌ను ఒక లాప్‌టాప్ స్టాండ్‌గా వాడుతున్నానన్నారు. ప్రెగ్నెన్సీతో ఉన్నప్పటి నుంచి నాకు కలలు వస్తున్నాయి. మీకు కూడా వస్తున్నాయా అంటూ ప్రశ్నలు వేస్తున్నారు. నిజంగానే.. ఈ విచిత్రమైన కలల గోల ఏంటో అర్థం కావట్లేదు. మరోవైపు11 కేజీలు పెరిగానన్నారు. కొత్తగా తల్లి అయిన తర్వాత చాలా మార్పులు వస్తాయట.నేను ఆ క్షణాల కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను. పుట్టినవారికి పాలు పట్టడం, జోలపాడి నిద్రపోయేలా చేయడం.. ఈ పనులు ఫుల్ టైమ్ జాబ్‌లా మారిపోతాయి. అది చాలా అందమైన, గొప్ప అనుభూతి. జీవితాన్ని మార్చే అనుభవం. మాతృత్వం ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుంది. మాతృత్వం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఇప్పటి వరకు తెలియదు. నేను ఊహించలేదు కూడా. మంచి విషయాన్ని తెలిపారు. ధన్యవాదాలు అంటున్నారు. పుట్టబోయే బిడ్డకు ఏం పేరు





పెడతారంటే ..ఓ పేరును ఎంచుకోవడం చాలా కష్టం.. దీనికి మీ అందరి సహాయం కావాలి. స్కానింగ్ రిపోర్ట్స్ వచ్చేదాక చాలా టెన్షన్‌గా ఉంటుంది. అయితే ఈ కొత్త దశను పూర్తిగా ఆస్వాదిస్తున్నానని సమంత ఆనందంగా చెప్పారు.